


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

వైఎస్ఆర్ కడప

సోమవారం 05 మే 2025

పేజీలు - 8


భూ ఆక్రమణలకు పాల్పడితే..

# చర్యలు తప్పవు

**పాత కడప చెరువును తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి**



కడప ప్రతినిధి - మేజర్ న్యూస్

ప్రభుత్వ, ప్రయివేటు భూముల ఆక్రమణకు పాల్పడినట్లు తెలిస్తే వారు ఎంతటివారైనా ఉపేక్షించేది లేదని, చట్ట పరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి హెచ్చరికలు జారీ చేశారు. కడప మండలానికి సంబంధించి పాత కడప చెరువు ఆక్రమణలపై కలెక్టరు చెరుకూరి శ్రీధర్ స్పందించారు. రెవెన్యూ డివిజనల్ అధికారి, తహసిల్దారు, కార్యాలయ సిబ్బందితో కలిసి ఆదివారం సాయంత్రము పాతకడప చేరువును తనిఖీ చేయడం జరిగింది. ఈ తనిఖీ నందు.. ఆక్రమించి గ్రావెల్ తోలియున్నట్లుగా ఆరోపించియున్న భూమి.. పట్టా భూమిగా సర్వే నివేదిక ద్వారా తెలుసుకోవడం జరిగింది. తదుపరి కలెక్టరు గారు సదరు గ్రావెల్ ఎవరు తోలియున్నారోనన్న విషయముపై సమగ్రముగా విచారించి, చెరువు నందు ఎలాంటి ఆక్రమణలు జరిగియున్నాయో.. పూర్తిగా సర్వే చేసి నివేదిక ఇవ్వవలసినదిగా కడప తహసిల్దారు వారిని ఆదేశించియున్నారు. తదుపరి జిల్లా కలెక్టరు గారు చెరువు నంది ఎలాంటి ఆక్రమణలు ..మిగతా 2పేజీలో

## వక్ఫ్ బోర్డు సవరణ బిల్లును వెనక్కు తీసుకొనే వరకు పోరాటం

## త్రిశూల చక్రస్నానంతో.. ముగిసిన బ్రహ్మోత్సవాలు

.. మిగతా 2 పేజీలో



# మహా కసరత్తు..

**పబ్బాపురంలో ఈనెల 7న మహానాడు ప్రాంగణానికి భూమి పూజ**

**పార్టీ సీనియర్ నేతలు, మంత్రుల రాక**

**ప్రారంభమైన భూమిచదును.. జంగిల్‌క్లియరెన్స్**

**దగ్గరుండి పర్యవేక్షిస్తున్న పోలిట్‌బ్యూరో సభ్యులు ఆర్ శ్రీనివాసరెడ్డి, కమలాపురం ఎమ్మెల్యే పుత్తా చైతన్యరెడ్డి**

**నేడో..రేపో కమిటీలు నియామకం**

# షురూ!



కడప బ్యూరో - మేజర్‌న్యూస్

తెలుగుదేశం పార్టీ మహా సంబురం మహానాడు కార్యక్రమానికి కసరత్తు మొదలు పెట్టారు. ఈనెల 27,28,29 తేదిలలో కడపలో నిర్వహించతలపెట్టిన మహానాడుకు ఆపార్టీ అధిష్టానం భారీ ఏర్పాట్లు చేస్తోంది. నగర సమీపంలోని చింతకొమ్మదిన్నె మండల పరిధిలోని పబ్బాపురం వద్ద 120 ఎకరాల స్థల ప్రాంగణాన్ని ఎంపిక చేశారు. ఈనెల 7న భూమి పూజ నిర్వహించనున్నట్లు ఇప్పటికే అధిష్టానం ప్రకటించింది. ఏర్పాట్లకు అనుగుణంగా ఆదివారం సభాస్థలంలో జంగిల్ క్లియరెన్స్ చేపట్టారు. పార్టీ పోలిట్‌బ్యూరో సభ్యులు రెడ్డెప్పగారి శ్రీనివాసరెడ్డి(వాసు), కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి దగ్గరుండి భూమి చదును చేసే పనులు ప్రారంభించారు. 25వేల మంది పార్టీ ప్రతినిధులు, 10 లక్షల మందితో బహిరంగ సభ నిర్వహించేందుకు అనువుగా ఉండేలా ఏర్పాట్లు చేస్తున్నారు. కడప మహానాడును టీడీపీ అధిష్టానం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుంది.

**టీడీపీ** ఎంతో ప్రతిష్టాత్మకంగా భావించే మహానాడు పనులు మొదలయ్యాయి. ప్రధాని నరేంద్రమోడీ హాజరైన రాష్ట్ర రాజధాని అమరావతి పనుల పునర్‌ప్రారంభ సభ విజయవంతం కావడంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్‌లు మహానాడుపై ఫోకస్ పెట్టారు. గతంలో ఎన్నడూ జరగని విధంగా కడప మహానాడును నిర్వహించేలా చర్యలు తీసుకుంటున్నారు. స్థల పరిశీలన వద్ద నుంచి వసతి ఏర్పాట్ల వరకు ప్రత్యేక దృష్టిపెట్టారు. ఈనెల 27,28, 29న మూడు రోజుల పాటు మహానాడు మిగతా 2పేజీలో

నీట్ కేంద్రాల వద్ద బందోబస్తు పరిశీలించిన

## ఎస్పీ ఇ.జి అశోక్ కుమార్



కడప క్రైమ్ - మేజర్ న్యూస్

కడప నగరంలోని 'నీట్' పరీక్షా కేంద్రాల వద్ద ఆదివారం జిల్లా ఎస్పీ ఇ.జి అశోక్ కుమార్ బందోబస్తు ఏర్పాట్లు పరిశీలించి పోలీస్ అధికారులకు పలు సూచనలు చేశారు. 'నీట్' పరీక్షా కేంద్రాలైన కోటిరెడ్డి మహిళా కళాశాల, ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల, మునిసిపల్ హైస్కూల్ మెయిన్, జయనగర్ కాలనీ జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలను జిల్లా ఎస్.పి ..మిగతా 2పేజీలో

**శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి మఠంలో అభివృద్ధి పనులు ప్రారంభించిన మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్**



జిల్లాలో ప్రశాంతంగా

## ఎన్టీఏ నీట్ పరీక్ష

**జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి**

కడప, మేజర్‌న్యూస్: జిల్లాలో అన్ని పరీక్షా కేంద్రాల్లో ఎన్టీఏ నీట్ -2025 పరీక్ష ప్రశాంతంగా జరిగిందని జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. కడప, ప్రొద్దుటూరులోని మొత్తం 8 పరీక్షా కేంద్రాల్లో 2371 మంది



# మహా కసరత్తు షురూ..!

(మొదటి పేజీ తరువాయి)

కార్యాక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహించనుంది. మొదటిసారి మహానాడుకు కడప వేదిక కానుంది. దీంతో జిల్లా నేతలకు ఇది సవాల్‌గా మారింది. మొదట మూడు సభాప్రాంగణ స్థలాలను జిల్లా నేతలు ఎంపిక చేశారు. అయితే టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ కడపలో పర్యటించి వాటిని పరిశీలించారు. అనుకూలత.. ప్రతికూలత అంశాలపై పార్టీ అధినేత, సీఎం చంద్రబాబుకు పల్లా నివేదిక అందజేశారు. అందులో భాగంగా నిపుణుల కమిటీ ఈనెల 2,3 తేదిలలో కడపలో పర్యటించింది. పార్టీ రాష్ట్ర నేత ఎమ్మెల్సీ బీదా రవిచంద్ర సారధ్యంలో నిపుణుల కమిటీ సభ్యులు చింతకొమ్మదిన్నె మండలంలోని చెర్లోపల్లి- పబ్బాపురం పరిసరాల్లోని 120 ఎకరాల స్థలాన్ని ఎంపిక చేశారు. మహానాడు సభ, భోజన వసతులు, పార్కింగ్ ప్రదేశాలు ఏ ప్రాంతాలు అనుకూలంగా ఉంటాయనే దానిపై కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణచైతన్య రెడ్డితో పూర్తిస్థాయిలో చర్చించారు. వెంటనే అధిష్టానానికి తెలపడంతో అధిష్టానం పెద్దలు పబ్బాపురం ఫైనల్ చేశారు. ఈనెల 7న ఉదయం 9.30 గంటలకు మహానాడు సభా ప్రాంగణానికి భూమి పూజలు చేయాలని అధిష్టానం పెద్దలు నిర్ణయించారు. ఈ కార్యక్రమానికి పార్టీ పోలిట్‌బ్యూరో సభ్యులు, మంత్రులు, ఇతర రాష్ట్ర ముఖ్యనేతలు హాజరవుతారని సమాచారం. భూమి పూజకు అనుకూలంగా సభా ప్రాంగణంలోని ముళ్ళపొదలను తొలగించే పని చేపట్టారు. ఆదివారం ఉదయమే టీడీపీ జిల్లా అధ్యక్షులు, పొలిట్‌బ్యూరో సభ్యులు ఆర్ శ్రీనివాసరెడ్డి(వాసు)తో కలసి ఎమ్మెల్యే పుత్తా చైతన్యరెడ్డి పనులు ప్రారంభించారు. ప్రస్తుతం భూమి చదును కొనసాగుతోంది. మహానాడు మొదటి రెండు రోజులు టీడీపీ ప్రతినిధులతో సమావేశాలు, సమీక్షలు జరుగుతాయి. ఈ సమావేశాలకు రాష్ట్రంతో పాటు తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు, పాండిచ్చేరి రాష్ట్రాలతో పాటు గల్ఫ్ నుంచి దాదాపు 25వేల మందికిపైగా ప్రతినిధులు హాజరవుతారని అధిష్టానం చెబుతోంది. ఇంక మహానాడు చివరి రోజు భారీ బహిరంగ సభ నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. మొట్టమొదటి సారి కడపలో మహానాడు నిర్వహిస్తుండటంతో బహిరంగ సభ 10లక్షల మందికి తగ్గకుండా పెద్ద ఎత్తున నిర్వహించాలని అధిష్టానం భావిస్తోంది. దీనికి తగ్గట్టు ఏర్పాట్లు మొదలయ్యాయి. రాయలసీమ జిల్లాలతో పాటు కోస్తా ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున జనసమీకరణ జరగనుంది. ఇంత పెద్దఎత్తున మహానాడు నిర్వహిస్తుండటంతో పార్టీ శ్రేణులకు, నేతలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా జిల్లా నేతలు కసరత్తు మొదలు పెట్టారు. పార్కింగ్, వసతి, భోజనాలపై ప్రత్యేక దృష్టి సారించారు. ఇప్పటికే జిల్లా కేంద్రమైన కడపతో పాటు 50 కిలోమీటర్ల పరిధిలోని ప్రొద్దుటూరు, మైదుకూరు, జమ్మలమడుగు, బద్వేల్, పులివెందులతో పాటు అన్నమయ్య జిల్లాలోని రాజంపేట, రాయ చోటి, రైల్వేకోడూరు ప్రాంతాల్లోని అన్ని లాడ్జీలు, గెస్ట్‌హౌస్‌లు ఇప్పటికే రిజర్వు చేశారు. విద్యార్థులకు వేసవి సెలవులు కావడంతో విద్యాసంస్థల హాస్టల్స్ ను కూడా టీడీపీ నేతలు తమ ఆధీనంలోకి తీసుకునేందుకు ప్రయత్నిస్తున్నారు.

**పబ్బాపురం అన్నింటికి అనుకూలం..**

చింతకొమ్మదిన్నె మండలంలోని పబ్బాపురం సభా స్థలం మహానాడుకు అనుకూలంగా ఉంటుందని అధిష్టానం ఫైనల్ చేసింది. జాతీయ రహదారుల అనుసంధానమై ఉన్నాయి. ఎయిర్‌ఫోర్టు సమీపంలోనే ఉంది. పార్కింగ్‌కు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకపోవచ్చు. కడప- కర్నూలు జాతీయ రహదారి ఆలంఖాన్‌పల్లె వద్ద నుంచి, కడప-చిత్తూరు రహదారి వాహనాలు ఆలంఖాన్‌పల్లె బైపాస్ నుంచి, కడప-చెన్నై రహదారి గుండా వచ్చే వాహనాలు రిమ్స్ బైపాస్, కడప-బెంగుళూరు రహదారి వాహనాలు ఊటుకూరు వద్ద బైపాస్‌నుంచి ఇలా.. కడప నగరంలోకి ప్రవేశించకుండానే అన్ని ప్రాంతాల నుంచి పబ్బాపురం చేరుకునే విధంగా హైవే రహదారులు ఉన్నాయి. విఐపిలకు అందుబాటులో కేవలం నాలుగు కిలోమీటర్ల పరిధిలోనే ఎయిర్‌పోర్టు అందుబాటులో ఉంది. ఈ విషయాలన్నింటిని ఎమ్మెల్యే పుత్తా చైతన్యరెడ్డి అధిష్టానానికి వివరించడంతో నిపుణుల కమిటీ నేరుగా పరిశీలించింది. రాష్ట్ర నేతలు సంతృప్తి వ్యక్తం చేశారు. దీంతో పబ్బాపురం ఫైనల్ చేశారు.

**నేడో..రేపో కమిటీ నియామకం..**

మహానాడు పనులను దగ్గరుండి పర్యవేక్షించేందుకు ఆ పార్టీ అధిష్టానం ప్రత్యేక కమిటీని నియమించేందుకు ప్రయత్నిస్తోంది. త్వరలో పొలిట్ బ్యూరో సమావేశమై కడప మహానాడుపై చర్చించే అవకాశం ఉంది. సభా వేదిక, పార్కింగ్, భోజనం, వసతి వంటి కమిటీలను ఏర్పాటు చేసి సీనియర్లకు బాధ్యతలు అప్పగించే అవకాశం ఉంది. అప్పుడే పనులు సక్రమంగా, వేగవంతంగా, బాధ్యతాయుతంగా జరుగుతాయని అధినేత చంద్రబాబు, మంత్రి నారాలోకేష్ భావిస్తున్నారు. ఇందులో జిల్లాకు చెందిన నేతలకు ప్రధాన బాధ్యతలు అప్పగించే అవకాశం ఉంది.

## ఘనంగా భగీరధుడి జయంతి




**పులివెందుల, మేజర్‌న్యూస్ :** పులివెందుల పట్టణములో శ్రీ భగీరథ సగర సంఘం (ఉప్పర) ఆధ్వర్యంలో ఆదివారం భగీరధుడి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ పరిధిలోని శ్రీ ప్రసన్న ఆంజనేయ స్వామి (పాత మార్కెట్) ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భగీరధుడి  చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా భగీరథడి జీవిత సంగ్రహ చరిత్ర వివరించారు. ప్రతి ఒక్కరూ భగీరధుడి ఆశయాలకు పునరంకితము కావాలని సగర సంగం నాయకులు కోరారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సగర సంఘం ప్రెసిడెంట్ ధర్మవరపు ఓబులేసు, వర్కింగ్ ప్రెసిడెంట్ పప్పూరు ఈశ్వరయ్య, ప్రధాన కార్యదర్శి పూజన బోయిన నాగేశ్వరరావు, కోశాధికారి బ్రహ్మయ్య, జాయింట్ సెక్రటరీ నాగేంద్ర బోస్ తదితరులు పాల్గొన్నారు.

## నీట్ కేంద్రాల వద్ద బందోబస్తు పరిశీలించిన ఎస్పీ ఇ.జి అశోక్ కుమార్

(మొదటి పేజీ తరువాయి)

సందర్శించారు. పరీక్షా కేంద్రాల సమీపంలో జిరాక్స్ షాపులు మూసివేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. 144 సెక్షన్ అమలులో ఉన్నందున పరీక్షా కేంద్రాలకు వంద మీటర్ల పరిధిలో ఎవరూ గుంపులుగా ఉండకుండా చూడాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. 'నీట్' పరీక్ష నియమ నిబంధనల మేరకు వ్యవహరించాలన్నారు. ప్రతి 'నీట్' పరీక్షా కేంద్రం వద్ద డ్రోన్ కెమెరాతో నిఘా ఏర్పాటు చేశారు. కడప వన్ టౌన్ సి.ఐ బి.రామకృష్ణ, తాలూకా సి.ఐ టి.రెడ్డెప్ప, టూ టౌన్ సి.ఐ బి.నాగార్జున, చిన్నచౌకు సి.ఐ ఓబులేసు, ఎస్.ఐ లు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## భూ ఆక్రమణలకు పాల్పడితే.. చర్యలు తప్పవు

(మొదటి పేజీ తరువాయి)



జరిగినను వారిపై కటినముగా చర్యలు తీసుకోనబడునని అందులో ఎంతటి వారినైనా రైతుల సంక్షేమము కొరకు ఉపేక్షించేది లేదని స్పష్టము చేసియున్నారు. ఇందు విషయమై మరింత లోతుగా విచారించి నివేదిక సమర్పించవలసినదిగా కడప రెవిన్యూ డివిజనల్ అధికారి మరియు తహసిల్దారు వారిని ఆదేశించియున్నారు. ఈ కార్యక్రమములో కడప రెవిన్యూ డివిజనల్ అధికారి జాన్ ఇర్విన్ గారు, తహసిల్దారు నారాయణరెడ్డి గారు, డిప్యూటీ తహసిల్దారు శివారెడ్డి మరియు సిబ్బంది కలెక్టరు గారి వెంట వున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రెవెన్యూ మాట్లాడుతూ ఎవరైనా ప్రభుత్వ, ప్రయివేటు భూముల ఆక్రమణకు పాల్పడినట్లు తెలిస్తే... ఉపేక్షించేది లేదని, వారు ఎంతటివారైనా చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరికలు జారీ చేశారు.

## గుర్తుతెలియని మృతదేహం లభ్యం



పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ : పోరుమామిళ్ల చెరువులో ఆదివారం గుర్తుతెలియని మృతదేహం లడ్డమైనట్లు పోలీసులు తెలిపారు. అతని వయసు దాదాపు 45 సంవత్సరాలు ఉండవచ్చు. మృతి చెందిన వ్యక్తి ఎరుపు రంగు టీషర్ట్ కలిగి ఉన్నాడు. అతని గురించి ఎవరికైనా తెలిస్తే ఎస్.ఐ. 91211 00631, సి.ఐ. 9121100630 ఫోన్ నెంబర్లకు తెలియజేయాలని పోలీసులు తెలిపారు.

## ఆటో బోల్తా ..ఒకరు మృతి : పలువురికి గాయాలు

### చనిపోయిన వ్యక్తి ఎస్సీ మాదిగ  కావడం వల్లే  నిర్లక్ష్యం అంటున్న మృతుని కుటుంబ సభ్యులు

### న్యాయం చేయాలని పోలీసులను కోరుతున్న మృతుని కుటుంబ సభ్యులు



**అట్లూరు, మేజర్‌న్యూస్:** అట్లూరు మండలం కుంభగిరి గ్రామపంచాయతీ పరిధిలోని గుజ్జులవారిపల్లె గ్రామానికి చెందిన వ్యక్తి ఆటో ఆదివారం ఎస్ వెంకటాపురం నుండి బద్వేల్‌కు ప్యాసింజర్లతో  ప్రయాణిస్తుండగా రాజుపాలెం గ్రామ సమీపాన సాయిబాబా గుడి దగ్గరకు చేరుకోగా ఆటోకు ఎదురుగా కుక్క అడ్డురావడంతో కుక్కను తప్పించబోయి ఆటో బోల్తా పడిందని ఆటోలో ప్రయాణిస్తున్న ప్యాసింజర్లలలో ఒక వ్యక్తి మృతి చెందాడు పలువురికి గాయాలయ్యాయి మృతి చెందిన వ్యక్తి కుంభగిరి గ్రామపంచాయతీలోని ఎస్.వెంకటాపురం అక్కిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన పొత్తపి చిన్నయ్య 54 సం. మృతుని కుటుంబ సభ్యులు మాట్లాడుతూ ఆటో బోల్తా పడిందని మాకు తెలిసిన వెంటనే సంఘటనా స్థలానికి చేరుకోగా అక్కడ ఎవరు లేరని ఆసుపత్రికి తీసుకెళ్లారని అక్కడున్నవారు తెలుపగా వెంటనే బద్వేల్ లోని సర్వజన ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి సిబ్బందిని అడగగా ఎవరో ప్రవేట్ వాహనంలో తీసుకొచ్చారని హాస్పిటల్ సిబ్బంది మాకు తెలిపారని అన్నారు ఆటో యజమానికి ఫోన్ చేస్తే స్విచ్ ఆఫ్ వచ్చిందని మా భర్త చనిపోతే కనీసం మమ్మల్ని ఎవరూ కూడా  పట్టించుకోలేదని రోధిస్తూ కన్నీరు మున్నీరవుతూ విలపిస్తూ అదే ఆటోలోని వ్యక్తికి గాయాలు అవ్వగా ఆ వ్యక్తిని కడపలోని ప్రభుత్వ ఆసుపత్రి రిమ్స్‌కు  తరలించారని వ్యక్తి చనిపోతే పట్టించుకోరా అంటూ కుటుంబ సభ్యులు నిలదీస్తూ కన్నీరు మున్నీరుగా  విలపిస్తున్నారు మాకు న్యాయం చేయాలని పోలీసులను సంప్రదిస్తే ఇప్పటివరకు కేసు రిజిస్టర్ చేయలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు చనిపోయిన వ్యక్తి దళితుడు మాదిగ సామాజిక వర్గం కావడం వల్లే నిర్లక్ష్యం చేస్తున్నారని కుటుంబ సభ్యులతో పాటు గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు దళితులకు న్యాయం జరగదా దళితులంటే అంత చిన్న చూపా అంటూ కుటుంబ సభ్యులు రోదిస్తూ ప్రశ్నిస్తున్నారు కుటుంబానికి పెద్దదిక్కు చనిపోవడంతో మేము ఏ విధంగా బతకాలంటూ కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరవుతున్నారు కుటుంబ సభ్యులు విలపిస్తూ  ప్రభుత్వం, పోలీసులు మాకు న్యాయం చేయాలని కుటుంబ సభ్యులు వేడుకుంటున్నారు మృతి చెందిన వ్యక్తికి భార్య , కుమారుడు, కుమార్తె ఉన్నారు అదే ఆటోలో  కుంభగిరి గ్రామానికి చెందిన ఓ మహిళ మాట్లాడుతూ బద్వేల్ లోని దినేష్ హాస్పిటల్ లో పనిచేస్తున్నానని డ్యూటీ లో భాగంగా రోజు మాదిరిగానే ఆటోలో ప్రయాణం చేస్తుండగా ఇలా జరిగిందని తెలిపారు ఆ మహిళకు కూడా గాయాలు అయ్యాయి.

## ఆటో అదుపు తప్పి యువకుడు మృతి...!



**బద్వేల్, మేజర్‌న్యూస్ :** కాశినాయన మండలం బసనపల్లి గ్రామ సమీపంలో టాటా ఏసీ వాహనం బోల్తాపడి సింహాద్రి (17) యువకుడు మృతి చెందారు. కాశినాయన మండలం నాయునిపల్లి గ్రామంలో శుభకార్యానికి వెళుతూ పోరుమామిళ్ళ పట్టణంలోని సప్లేయర్స్ కూలీగా పనిచేస్తున్న రెడ్డికొట్టాల గ్రామానికి చెందిన సింహాద్రి తన యజమాణితో కలిసి టాటా ఏసీ వాహనంలో సప్లేయర్స్ సామాన్లు దింపి వస్తుండగా బసనపల్లి దగ్గర లోని మలుపులో టాటా ఏసి వాహనాన్నినడుతున్న యజమాని కంట్రోల్ చేయలేక అదుపుతప్పి బోల్తా కొట్టారు. ఈ ప్రమాదంలో  సింహాద్రి అక్కడికక్కడే మృతి చెందారు. దీంతో రెడ్డికొట్టాలలో విషాదఘటన చోటు చేసుకుంది. కృష్ణా రెడ్డి, తంగెళ్ల శేఖర్ అనే వర్కర్లకుగా యాలయ్యా యి. వారిని పోరుమామిళ్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మరణించిన సింహాద్రి మృత దేహాన్ని పోరుమామిళ్ళ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కాశినాయన పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని విచారిస్తున్నారు.

# అకుంఠిత దీక్ష, పట్టుదల, ఆశయ సాధన మారుపేరు అపర భగీరథ మహర్షి

## జిల్లా జాయింట్ కలెక్టర్ అదితి సింగ్
## కలెక్టరేట్ లో ఘనంగా అపర భగీరథ మహర్షి జయంతి ఉత్సవాలు

**కడప,** మేజర్‌న్యూస్ : అకుంఠిత దీక్ష, పట్టుదల, లక్ష్య నిర్దేశంతో చేసే ఏ ప్రయత్నంలోనైనా విజయాన్ని సాధించవచ్చని భగీరథ మహర్షి జీవిత సారాంశం తెలుపుతుందని జిల్లా జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ అన్నారు. ఆదివారం స్థానిక కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో వెనుకబడిన కులాల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో భగీరథ మహర్షి జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా జాయింట్ కలెక్టర్ అదితిసింగ్‌తో పాటు డి ఆర్వో విశ్వేశ్వర నాయుడు, రాష్ట్ర గౌడ కార్పోరేషన్ చైర్మన్ గురుమూర్తి, ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జేసీ అదితి సింగ్ మాట్లాడుతూ ఆశయ సాధన, అకుంఠిత దీక్ష, పట్టుదలకు నిలువెత్తు నిదర్శనం. అపర భగీరథ మహర్షి అని కొనియాడారు. మరుగునపడిన చరిత్రకారుల జీవితాలను, మహనీయుల గొప్పతనాన్ని వెలికితీసి వారి ఆదర్శ భావాలకు అనుగుణంగా ప్రభుత్వం అధికారికంగా ఇలాంటి కార్యక్రమాలను చేపట్టడం అభినందనీయమన్నారు. భగీరథ మహర్షి మహాజ్ఞాని అని, పరోపకారానికి పెట్టింది పేరని, దీక్షా, సహనానికి ప్రతిరూపమని, ఎంతటి కష్టాన్నినైనా లెక్కచేయకుండా అనుకున్నది సాధించే గుణం గల వారిని ఆయన అన్నారు. ఏదైనా పనిని సంకల్పించినప్పుడు అపర భగీరథునితో పోలుస్తారన్నారు. వజ్ర సంకల్పంతో లక్ష్యాలను సాధించాలని భవిష్యత్ తరాలకు భగీరథ మహర్షి ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని మనందరం కూడా ఆయన బాటలో నడవాలని ఆయన కోరారు. రాష్ట్ర గౌడ్ కార్పొరేషన్ చైర్మన్ గురుమూర్తి మాట్లాడుతూ భగీరథ మహర్షి సేవానిరతి గొప్పదని, దేశం గర్వించదగ్గ మహనీయులలో ఆయన ఒకరని కొనియాడారు. అలాగే మన జిల్లా వాసి అయిన దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి రైతులకు సాగు నీరందించాలనే గొప్ప ఆశయంతో నీటిపారుదల ప్రాజెక్టులను నిర్మించి అపర భగీరథుడయ్యారని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ముందు చూపుతో మరుగున పడిన మహనీయుల ఆశయాలను, భావాలను ఈనాటి యువతరానికి తెలియజేయాలని.. ఇటువంటి కార్యమాలను చేపట్టడం హర్షణీయమన్నారు. దృఢ సంకల్పం ఉంటే ఎంత కష్టతరమైన పనైనా సాధించవచ్చునని భగీరథ మహర్షిని చరితం ద్వారా మనం నేర్చుకోవాలన్నారు. అంతే కాకుండా పట్టుదల, కష్టానికి మారు పేరుగా గుర్తింపబడిన సగర వంశం, ఉప్పర జాతి ఆవిర్భావం, భగీరథ జీవిత సారాంశాన్ని వివరించారు. జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి రాజ్యలక్ష్మి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ అపర భగీరథ మహర్షి యొక్క అడుగుజాడల్లో నడవాలని కోరారు. ఇన్ని సంవత్సరాలు గడిచినా మహనీయులను, గొప్పవారిని మర్చిపోకుండా భగీరథ మహర్షి జయంతి ఉత్సవాలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం సంతోష దగ్గ విషయమన్నారు. ఎంత కష్టమైన పనినైనా విజయం సాధించడంలో అపర భగీరథ మహర్షికే చెల్లిందని ప్రశంసించారు. అంతకుముందు భగీరథ మహర్షి చిత్రపటానికి వారు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమం ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ కార్పోరేషన్ ఈడీ జయసింహ, జిల్లా బీసీ వెల్ఫర్ అధికారి రాజ్యలక్ష్మి, బీసీ సంఘ నేత అవ్వారు మల్లికార్జున, జాతీయ ఎస్టీ, ఎస్సి సంఘం అధ్యక్షులు జెవి రమణ, పూలే విగ్రహ స్థాపన కమిటీ అధ్యక్షులు రమణయ్య, తొగట రాష్ట్ర స్థాయి అధ్యక్షులు మడక చంద్ర, జిల్లా సగర సంఘం అధ్యక్షులు మాదాసు మురళి, సెక్రెటరీ పైడికాల్వ సుబ్బారాయుడు, మాజీ అధ్యక్షులు రామచంద్ర, జిల్లా ప్రధాన కార్యదర్శి వెన్నంపల్లె వెంకటేష్, మైదుకురు ఇంచార్జి మొగలి రామాంజనేయులు, కమలాపురం ఇంచార్జి మాకం భరత్, యువజన అధ్యక్షులు పాపగారి శివ, వివిధ వెనుకబడిన కులాల సంక్షేమ శాఖ ప్రతినిధులు, పలువురు బీసీ కుల సంఘ నాయకులు, ఉద్యోగులు, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# డాక్టర్ మునిబాబుకి స్నేహిత అమృత హస్తం సేవా సమితి ఘన సత్కారం



పులివెందుల, మేజర్‌న్యూస్ : పులివెందుల పట్టణం జెండా మాను వీధిలోని డాక్టర్ మొమ్మెల మునిబాబును వారి నివాసం నందు ఘనంగా సత్కరించారు. వీడియో ట్రాన్స్మిషన్ స్కీమ్సటు ఇంప్రూవ్ క్వాలిటీ ఆఫ్ సర్వీసెస్ ఇన్ వైర్ లెస్ నెట్ వర్క్ నందు డాక్టరేట్ సాధించిన సందర్భంగా స్నేహిత అమృత హస్తం సేవా సమితి ఆధ్వర్యంలో ఆదివారం సేవాసమితి అధ్యక్షులు రాజు శ్రీ రాజా కళా నిలయం డాన్స్ మాస్టర్ రాజాల చేతులమీదుగా పుష్ప గుచ్చం ఇచ్చి దుశ్యాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ మునిబాబు వీడియో ట్రాన్స్మిషన్ స్కీమ్స టు ఇంప్రూవ్ క్వాలిటీ ఆఫ్ సర్వీసెస్ ఇన్ వైర్ లెస్ నెట్ వర్క్ నందు పరిశోధన జరిపి డాక్టరేట్ సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మునిబాబు మరెన్నో పరిశోధన ఆవిష్కరణలలో విజయం సాధించిఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్ర మంలో స్నేహిత అమృత హస్తం సేవా సమితి లింగాల మండల కో ఆర్డినేటర్ మస్తాన్ భాషా,పట్టణ అధ్యక్షులు మహమ్మద్ రఫీ, నేత్ర సేకరణ కేంద్రం టెక్నీషి యన్ హరీష్, సభ్యులు బండారు రాజు, రవి కుమార్,నాగేంద్ర, మాల్యాద్రి, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# వాసవీ మాత జయంతి



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** పట్టణంలోని మెయిన్ బజార్ లో వున్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి ఆలయం (అమ్మవారిశాల)లో బుధవారం అమ్మవారి జయంతి మహోత్సవం జరుగుతుందని ఆర్యవైశ్య సభ అధ్యక్షుడు బుశెట్టి రామ్మో హన్ రావు, ప్రధాన కార్యదర్శి మురికి నాగేశ్వరరావు ఒక సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు. బుధవారం ఉదయం 6 గంటలకు మహాప్రాకార ప్రదక్షిణం తదుపరి చండీహోమం, పంచామృతాభి షేకం, సహస్ర నామ కుంకుమార్చన, 12 గంటలకు పూర్ణాహుతి జరుగు తుందని వివరించారు. తదుపరి సాయత్రం 7 గంటలకు 102 మంది ఆర్య వైశ్య సుహాసినులచే శ్రీవాసవిమాతకు లక్ష కుంకుమార్చన జరుగుతుందని తెలి పారు. కావున భక్తాదులందరూ ఈ పూజా కార్యక్రమాలలో పాల్గొని తీర్థప్రసా దములు స్వీకరించి శ్రీ వాసవిమాత అనుగ్రహం పొందాలని కోరారు.

# జిల్లాలో ప్రశాంతంగా ఎన్టీఏ నీట్ -2025 పరీక్ష

(మొదటి పేజీ తరువాయి)

విద్యార్థులు ఎన్రోల్ చేసుకోగా, 2311 మంది హాజరుకాగా, 60 మంది విద్యార్థులు ఆబ్సెంట్ అయ్యారు. కడప నగర పరిధిలోని ఎస్ కే ఆర్ అండ్ ఎస్ కే ఆర్ డిగ్రీ కాలేజ్ ఫర్ ఉమెన్, నాగరాజు పేట, ప్రభుత్వ జూనియర్ కళాశాల, (గర్ల్స్), మున్సిపల్ కార్పొరేషన్ హైస్కూల్, ఎం సి హెచ్ ఎస్ మెయిన్స్, అన్నమయ్య సర్కిల్, పీఎం శ్రీ కేంద్రీయ విద్యాలయ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులం, వై ఆర్ జెడ్పిహెచ్ స్కూల్ (గర్ల్స్)..ఆరు పరీక్ష కేంద్రాల్లో ఎన్రోల్ చేసుకున్న 1839 విద్యార్థుల్లో 1788 మంది హాజరు కాగా, 51 మంది ఆబ్సెంట్ అయ్యారు. ప్రొద్దుటూరు పరిధిలో అనిబిసెంట్ మున్సిపల్ హై స్కూల్, (మెయిన్), వైయస్సార్ ఇంజనీరింగ్ కాలేజ్ ఆఫ్ యోగి వేమన యూనివర్సిటీ..రెండు కేంద్రాల్లో ఎన్రోల్ చేసుకున్న 532 మంది విద్యార్థుల్లో 523 మంది హాజరు కాగా 09 మంది ఆబ్సెంట్ అయ్యారు.

# నిరుద్యోగులను మోసం చేస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై యువత పోరాటాలకు సిద్ధం కావాలనీ: సీఐటీయూ

**జమ్మలమడుగు మేజర్‌న్యూస్:** పట్టణంలోని సీఐటీయూ పట్టణ ఉపాధ్యక్షుడు ఏ.వినయ్ కుమార్ స్థానిక ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న నరేంద్ర మోడీ ప్రభుత్వం దాదాపు 12సంవత్సరాలు పైబడి అధికారంలో ఉన్నా అధికారంలోకి వస్తే ప్రతి సంవత్సరం రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని దేశంలో యువతకు ఇచ్చిన మాటను గాలికి వదిలేసి తన మిత్రులైన అంబానీ ,అదానిలకు ఈ దేశంలో ఉన్నటువంటి ప్రభుత్వ ప్రైవేట్ కార్పొరేట్ ఆస్తులన్నీ కట్టబెడుతున్నారని మండిపడ్డారు,రాష్ట్రంలో అధికారంలో ఉన్న తెలుగుదేశం జనసేన బిజెపి ప్రభుత్వం ఎన్నికల సమయంలో యువతకు అనేక హామీలు ఇచ్చి రాష్ట్రంలో ఖాళీగా ఉన్న రెండు లక్షల 38 వేల ఉద్యోగాలు భర్తీ చేస్తామని మాట ఇచ్చి ఏడాది గడుస్తున్న దాని ఊసే ఎత్తలేదని,మరోపక్క నిరుద్యోగులందరికి నిరుద్యోగ భృతి 3000,గృహిణ మహిళకు ప్రతి నెల కి 1500 ఇస్తామని, యువతకు ఎన్నికలలో ఇచ్చిన హామీలను తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అవలంబిస్తున్న నిరుద్యోగ వ్యతిరేక విధానాలపైన పోరాటాలకు యువత సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. భగత్ సింగ్ నేషనల్ ఎంప్లాయిమెంట్ గ్యారెంటీ ఆక్ట్ ఆమలు చేయాలని డిమాండ్ చేశారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు బాధ్యతగా వ్యవహరించాలి : సిఐ నర్సింహులు

**వేంపల్లె, మేజర్‌న్యూస్:** రోడ్డు ప్రమాదాల నివారణకు వాహనదారులు బాధ్యతగా వ్యవహరించాలని సిఐ నర్సింహులు అన్నారు. ఆదివారం సాయంత్రం సిఐ నర్సింహులు వాహనాలను తనిఖీ చేశారు. అలాగే ట్రాఫిక్ కు అంతరాయం లేకుండా దుకాణాల ముందు వాహనాలను పార్కింగ్ చేయాలని కోరారు. దీంతో దుకాణాలకు చెందిన యాజమానులకు సూచనలు ఇచ్చారు. అలాగే పబ్లిక్ స్థలాల్లో మద్యం త్రాగితే అలాంటి వ్యక్తులపై కేసులు నమోదు చేస్తామని సిఐ హెచ్చరించారు. మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వడం వలన రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నట్లు చెప్పారు. కాబట్టి మైనర్ పిల్లలకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులపై కేసులు నమోదు చేసి జరిమానాలు విధించడం జరుగుతుందని చెప్పారు. ప్రతి డ్రైవర్ లైసెన్స్ కలిగి ఉండాలన్నారు. ఆటోల్లో పరిమితికి మించి ప్రయాణికులను వాహనంలో ఎక్కించుకోరాదని చెప్పారు. వాహనాలను అతివేగంగా నడపడం వలన ప్రమాదాలు జరిగి మృత్యువాత పడే అవకాశం ఉందన్నారు. ఎక్కడ పడితే అక్కడ వాహనాలు ఆపి ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించరాదని సూచించారు. ట్రాఫిక్ నిబంధనలను పాటించి ప్రమాదాలు జరగకుండా నివారించాలని కోరారు. ఈయన వెంట ఎస్ఐ తిరుపాల్ నాయక్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



# వక్ఫ్ బోర్డు సవరణ బిల్లును వెనక్కు తీసుకొనే వరకు పోరాటం

## కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు

కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ : వక్ఫ్ చట్టానికి వ్యతిరేకంగా ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డ్ వక్ఫ్ పరిరక్షణ జేఏసీ కడప ఆధ్వర్యంలో ఆదివారం కడప నగరంలోని గౌస్ నగర్ నుండి లాంగ్ మార్చ్ భారీ ర్యాలీ ప్రారంభం అయింది. ఇందులో కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి, మాజీ డిప్యూటీ సీఎం ఎస్ బి అంజాద్ భాషా, కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షుడు టికే అఫ్జల్ ఖాన్లు పాల్గొని మాట్లాడారు. భారతదేశం లౌకిక ప్రజాస్వామ్య దేశమని, ఇందులో అన్ని మతాలకు సమాన హక్కులు ఉన్నాయన్నారు. భారత రాజ్యాంగంలో మత స్వేచ్ఛ ఉందని అన్నారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం దేశంలోని ముస్లిం మైనార్టీలను అభద్రతా భావానికి గురి చేస్తోందని ధ్వజమెత్తారు హక్కులను కాల రాస్తూ దేశాన్ని విచ్ఛిన్నం చేయ డానికి కుట్ర పన్నుతోందని అన్నారు. మతోన్మాదంతో రాజ్యపాలన సాగించడం మంచిది కాదని హితవు పలికారు. అనంతరం వక్ఫ్ పరిరక్షణ జేఏసీ కడప జిల్లా కన్వీనర్ అహ్మద్ బాబు బాయ్ మాట్లాడుతూ తమ తాత ముత్తాతలు దేశ స్వాతంత్ర్యం కోసం పోరాటం చేశారని చెప్పారు ప్రధాని నరేంద్ర మోడీ, అమిత్ షాల పూర్వీకులు దేశం కోసం ఏం చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. మతోన్మాదంతో రెచ్చి పోతున్న బిజెపికి గుణపాఠం చెబుతామని హెచ్చరిం చారు. ముస్లిం ప్రజల మౌనాన్ని అలుసు తీసుకోవద్దని అన్నారు ఇలా అయితే బిజెపి ఎంతో కాలం మనుగడ సాగించలేదని చెప్పారు. నిద్రపోతున్న సింహాలను రెచ్చగొట్ట వద్దని హితవు పలికా రు. వక్ఫ్ సవరణ బిల్లును వెనక్కు తీసుకొనేంత వరకు తమ పోరాటం ఆగద న్నారు. ఇందులో వక్ఫ్ పరిరక్షణ జేఏసీ. ఆల్ ఇండియా పర్సనల్‌లా బోర్డు రాష్ట్ర నాయకు లు ఇషాక్ అలీ, సిపిఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్, సిపిఐ జిల్లా కార్యదర్శి చంద్ర, రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి రవిశంకర్ రెడ్డి, ఎస్ డి పి ఐ రాష్ట్ర అధ్యక్షులు తన్వీర్, నగర కన్వీనర్ మౌలానా జాకీర్ హుస్సేన్, సిపిఐఎం ఎల్ ఓబయ్య, కాంగ్రెస్ గౌస్ పీర్, వైఎస్ఆర్సిపి షఫీలు పాల్గొన్నారు. ముందుగా లాంగ్ మార్చ్ గౌస్ నగర్, పెద్ద దర్గా శివలింగం ఫ్యాక్టరీ ఇనా యత్ ఖాన్ తాలిం టిప్పు సుల్తాన్ సర్కిల్, చిలకల బాయి మట్టి పెద్దపులి వన్ టౌన్ సర్కిల్ గోకుల్ లాడ్జ మీదుగా ఏడు రోడ్లకు చేరుకుంది. ఇందులో అన్ని పార్టీల ప్రతినిధులు, ముస్లిం మత పెద్దలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని బిజెపి, ఆర్ ఎస్ ఎస్, నరేంద్ర మోడీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు



## సిఎంఆర్ఎఫ్‌తో ఎందరో పేదల ప్రాణాలు కాపాడుదాం

### శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి



**పులివెందుల, మేజర్‌న్యూస్:** శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి పులివెందుల పట్టణంలో వారి స్వగృహం నందు సిఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేయడం జరిగింది. వేముల మండలం, చింతల జూటూరు గ్రామానికి చెందిన ఎద్దుల గంగాదేవికు రూ.1,20,495లు, నల్లచెరువు పల్లి గ్రామానికి చెందిన వడ్డెరపు గంగాదేవికు రూ. 40,350లు, సింహాద్రిపురం మండలం, గురజాల గ్రామానికి చెందిన భూమిరెడ్డి అమృతవాణికు రూ.31,365లు, వేంపల్లి మండలం, కత్తులూరు గ్రామానికి చెందిన కలమల అంజనమ్మకు రూ 1,30,000లు తొండూరు మండలం, మదూరు గ్రామానికి చెందిన గుజ్జల నాగ మునిరెడ్డికు రూ. 67,497ల చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల సంక్షేమం, ఆరోగ్యం పట్ల పూర్తి భరోసా కల్పిస్తోందని అన్నారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా చికిత్సకు తగిన ఆర్థిక సాయం అందిస్తోందని పేర్కొన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఎందరో నిరుపేదల ప్రాణాలు నిలబడుతున్నాయని అన్నారు. రాష్ట్రంలో వైద్యం, విద్యకు కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ఎమ్మెల్సీ పేర్కొన్నారు. ఈ సందర్భంగా చెక్కులు అందుకున్న లబ్ధిదారులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

## తిరువెంగళపురంలో అంకాలమ్మ తిరుణాళ



**పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్:** పోరుమామిళ్ల మండలంలోని తిరువెంగళపురం గ్రామంలో అంకాలమ్మ తిరుణాళ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. గ్రామ ప్రజల భక్తిశ్రద్ధలతో, సాంప్రదాయ బద్ధంగా, ఆనందోత్సాహాలతో జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రతి ఇంటికీ ఒక మేకపోతును అమ్మవారికి బలిగా సమర్పించడం ఈ తిరుణాళ ప్రత్యేకత. గ్రామంలోని అంకాలమ్మ ఆలయం రంగురంగుల పుష్పాలతో, దీపాలతో అలంకరించడం జరిగింది. గ్రామ పెద్దలు, యువత, మహిళలు అందరూ ఒక్కటై ఈ ఉత్సవాన్ని విజయవంతం చేశారు. గ్రామస్తులు, పరిసర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు అమ్మవారి దర్శనం కోసం బారులు తీరారు. గ్రామంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో వేలాది మంది భక్తులు పాల్గొన్నారు. తిరువెంగళపురంలో జరిగిన అంకాలమ్మ తిరుణాళ వేడుకలు గ్రామస్తుల భక్తి, సాంప్రదాయ ఆచారాలు, సామూహిక ఐక్యతకు అద్దం పట్టాయి. అమ్మవారి ఆశీస్సులతో గ్రామంలో సుఖసంతోషాలు, సమృద్ధి నెలకొంటాయని భక్తులు ఆశిస్తున్నారు. ఈ తిరుణాళం రాబోయే ఏళ్లలో మరింత వైభవంగా జరగాలని గ్రామస్తులు కోరుకుంటున్నారు.

## 40 మంది పిల్లలకు ఉచిత ఒడుగులు



**యర్రగుంట్ల, మేజర్ న్యూస్ :** ముస్లిం పిల్లలకు ఒడుగులు చేయటం సర్వసాధారణం అయినప్పటికీ నిరుపేద ముస్లిం పిల్లలకు ఒడుగులు చేయించుకోవటం చాలా ఖర్చుతో కూడుకున్నటువంటి విషయం అలా చేయించుకోలేని నిరుపేద ముస్లిం పిల్లలకు వలస పల్లె రోడ్డు లోని మసీదు కమిటీ సభ్యులు దాదాపుగా 40 మంది ముస్లిం పిల్లలకు ఉచిత ఒడుకులు నిర్వ హించారు. ఈ కార్యక్రమాన్ని మసీదు కమిటీ సభ్యుల సమక్షంలో ప్రొద్దుటూరు కు చెందిన డాక్టర్ ఆజాద్ నిర్వహించారు. ఒడుగులు చేయించుకున్న పిల్లలకి వారం రోజులు సరిపడా ఆయిల్, గోధుమపిండి,బట్టలు, బ్రెడ్ అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపిజె రాయలసీమ ఇంచార్జ్ ఆయుబ్ ఖాన్ జిల్లా ప్రతినిధి ముక్తి యార్, ఎంపిజె ప్రెసిడెంట్ హుస్సేన్ భాష పాల్గొని విజయవంతం చేశారు. అనంతరం డాక్టర్ ఆజాద్‌కు మసీదు కమిటీ సభ్యులు శాలువా కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో కమిటీ ప్రెసిడెంట్ కమల్ భాష, షరీఫ్, చాంద్ బాషా, ఇమాన్యుల్, తదితరులు పాల్గొన్నారు.

## త్రిశూల చక్రస్నానంతో..ముగిసిన బ్రహ్మోత్సవాలు

### తిరుచ్చి వాహనంపై స్వామి వార్లు - పుష్పగిరిలో ద్వజ అవరోహణం..



**వల్లూరు, మేజర్‌న్యూస్ :** రెండవ దక్షిణ కాశీ శివ కేశవులకు నిలయమైన మహా పుణ్యక్షేత్రమైన పుష్పగిరిలో వార్షిక బ్రహ్మోత్సవాలు ఎంతో ఘనంగా నిర్వహించారు, ఆదివారం త్రిశూల, తీర్థ వారి చక్రస్నానంధ్వజ అవరోహణంతో స్వామివార్ల బ్రహ్మోత్సవాలు ముగిశాయి శ్రీ కామాక్షి సమేత వైద్యనాథేశ్వర స్వామి, శ్రీదేవి భూదేవి సమేత శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి వార్లను తిరుచ్చి వాహనాన్ని భక్తులు మెసుకుంటూ ఆలయం సమీపంలోని పెన్నా నది వద్దకు వేడుకగా తీసుకెళ్లారు, అక్కడ స్వామివార్ల త్రిశూలం, సుదర్శన చక్రాలను నది జలాలతో అభిషేకించారు, వివిధ పుష్పాలతో పుష్పయాగం మహా పూర్ణాహుతి తదితర పూజా కార్యక్రమాలు జరిగాయి, వార్షిక బ్రహ్మోత్సవాలు ప్రారంభంలో అంకురార్పణ రోజు పాలికల్లో నవధాన్యాలను చల్లారు, గత తొమ్మిది రోజులుగా జరిగిన వార్షిక బ్రహ్మోత్సవాలు అనంతరం నవధాన్యాల మొలకలు ఏపుగా పెరిగాయి వాటిని త్రిశూల, చక్రస్నానం రోజు భక్తులకు ఆ మొలకలను అందజేశారు, వాటిని తీసుకోవడం వల్ల పంటలు బాగా పండి మంచి జరుగుతుందని భక్తులు నమ్మకం పుష్పగిరి పీఠాధిపతులు అభినోదండ శ్రీ శ్రీ శ్రీ విద్య శంకర భారతి స్వాములు ఆధ్వర్యంలో దేవస్థానం అధికారులు వల్లూరు ఎస్ఐ పెద్ద ఓబన్న ఈ వార్షిక బ్రహ్మోత్సవాలు సజావుగా జరిగేందుకు కృషి చేశారు, ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో శ్రీనివాసులు, ధర్మకర్త దుగ్గిరెడ్డి వెంకటసుబ్బారెడ్డి, అర్చకులు అఖిల్ స్వామి, శ్రీనివాసమూర్తి స్వామి, రాజేస్ స్వామి, తొమ్మిది రోజులు బ్రహ్మోత్సవాల్లో భక్తులు పాల్గొని స్వామివారి కృపకు ప్రాప్తులయ్యారు.

## శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి శ్రీ ఈశ్వరి దేవి అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే



**బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్:** భూత భవిష్యత్తు వర్తమాన కాలజ్ఞానం రచించిన శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామిని మైదుకూరు శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ దర్శించుకున్నారు. వీరికి ఫిట్ పర్సన్ శంకర్ బాలాజీ, మేనేజర్ ఈశ్వరయ్య చారి మేళ తాళాలతో డప్పు వాయిద్యాలతో ఆలయ మర్యాదలతో ప్రత్యేక స్వాగతం పలికి ప్రత్యేక దర్శనం ఏర్పాటు చేసి తీర్థ ప్రసాదాలను అందజేశారు. శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి ఫోటోలు అందజేశారు. శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి ఎనిమిదవ తరం మనవళ్లు శ్రీ వెంకటాద్రి స్వామి శ్రీ దత్తాత్రేయ స్వామి, వేద పండితులతో ఆశీర్వాదం అందజేశారు. అనంతరం జగన్మాత శ్రీ ఈశ్వరీ దేవి అమ్మవారిని దర్శించుకున్నారు. వీరికి శ్రీ సంపత్ కుమార్ స్వామి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదం అందజేశారు. అనంతరం శ్రీ ఈశ్వరి దేవి మఠం పీఠాధిపతి శ్రీ వీర శివకుమార్ స్వామి వారు ఆశీర్వాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం మండల అధ్యక్షుడు చెన్నుపల్లి సుబ్బారెడ్డి, మిల్లు శీను, పుట్ట ప్రభాకర్ యాదవ్, కానాల మల్లికార్జునరెడ్డి, సాంబశివారెడ్డి, మస్తాన్ తదితరులు ఉన్నారు.

## ట్రాఫిక్‌కి అంతరాయం కలిగిస్తున్న ప్రైవేటు ట్రావెల్స్ బస్సులు..!

### విషయాన్ని అర్బన్ సీఐ కి చేరవేసిన స్థానికులు..

### స్పందించిన సీఐ ట్రాఫిక్ అంతరాయం కలిగిస్తే చర్యలు తప్పవు..

### ప్రైవేటు బస్సు ఫైన్ వేయడం వల్ల హర్షం వ్యక్తం చేసిన స్థానికులు




**బద్వేలు, మేజర్‌న్యూస్ :** బద్వేలులో నాలుగు రోడ్ల సమీపంలో రోడ్డుపై ట్రాఫికి అంతరాయం కలిగిస్తూ రోడ్డుపై ప్రయాణించే వాహనదారులకు ఇబ్బందులను కలగజేస్తూ వారిష్టానుసారు రీతిగా ఎక్కడపడితే అక్కడఅడ్డంగా నిలుపుతున్న ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులు నిలబడంబట్ల స్థానికులు వాహనదారులు ఈ విషయంపై స్థానికఅర్బన్ సిఐ రాజగోపాల్ దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్థానికుల ఫిర్యాదు మేరకు రోడ్డుపై అడ్డంగా నిలిపిన ప్రైవేట్ ట్రావెల్స్ పిలిపించి ట్రాఫిక్ అంతరాయం కలిగించే విధంగా బస్సులను ఎక్కడపడితే అక్కడ నిలబడింది చర్యలు తప్పవు అన్నారు .రోడ్డుపై అడ్డంగా నిలిపిన ప్రైవేట్ ట్రావెల్స్ బస్సుకు అపరాధ చలానా రాసిన అర్బన్ సిఐ రాజగోపాల్ అనంతరం అటు వాహనదారులకు కానీ ప్రయాణికులకు ఇబ్బంది కలిగించే విధంగా ప్రైవేట్బస్సులు గాని ఆటోలు మోటార్ వాహనదారులు రోడ్డుపై అడ్డంగా నిలిపితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్న పోలీసులు కఠిన చర్యలు తప్పవని తెలిపారు. ట్రాఫిక్ అంతరాయం కలిగించిన ప్రైవేటు బస్సుకు పోలీసులుఅపరాధ రుసుం పట్లహర్షం వ్యక్తం చేసిన వాహనదారులు.

## ఘనంగా కోగటం ఉరుసు మహోత్సవం



**కమలాపురం, మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని కోగటం గ్రామంలో వెలసిన శ్రీ సయ్యద్ షా ఆలంపీర్ స్వామి వారి ఉరుసు మహోత్సవం గత రెండు రోజులుగా నిర్వహిస్తున్నారు ఆదివారం ఉరుసు సందర్భంగా దర్గా ఆవరణంలో జన సందోహం మధ్య చాంద్రులకు పూలమాలలు సమర్పించి వైభవంగా నిర్వహించారు. ఆదివారం రాత్రి నిర్వాహకులు కీ.శే. గండ్లూరి పెద్దవీరారెడ్డి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఉరుసు మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. శ్రీ లక్ష్మయ్యశెట్టి నివాసం నుంచి గంధం మహోత్సవాన్ని ప్రత్యేకంగా అలంకరించిన చాందినిలో దర్గా వరకు ఊరేగింపు నిర్వహించారు. ఊరేగింపు డప్పు వాయిద్యాలతో, బాణా సంచా పేల్చుతూ పంచ రంగుల విద్యుద్దీపాల అలంకరణలో గంధోత్సవం నిర్వహించారు. ఊరేగింపులో యువత వివిధ రకాల నృత్యాలు చేశారు. పూల చాందర్ దర్గా చేరుకున్న. అనంతరం స్వామి వారి మజార్పై ఎక్కించారు. పూల చాదర్లు సమర్పించారు. ప్రత్యేక ఫాతెహా నిర్వహించి మిఠాయిలు పంచి పెట్టారు. అనంతరం భక్తులకు గంధం పంచి పెట్టారు.

**దర్గాలో చాదర్ సమర్పించిన - ఎమ్మెల్యే పుత్తా చైతన్య రెడ్డి**

మండలం కొగటం గ్రామానికి చెందిన టీడీపీ నాయకుడు ఎల్లారెడ్డి ఆహ్వానం మేరకు ఆ గ్రామానికి వెళ్లిన ఎమ్మెల్యే అనంతరం ఎల్లారెడ్డి ఇంటి నుంచి - దర్గాకు జెండాతో బ్యాండు, బాణా సంచాతో భారీ ర్యాలీతో వెళు తున్నప్పుడు గ్రామ ప్రజలను ఆప్యాయంగా పలుకరిస్తూ దర్గాకు చేరుకున్నారు తదనంతరం దర్గా చేరుకొని చాదర్ సమర్పించి స్వామి వారికీ సధింపులు చది వించి ప్రత్యేక ప్రార్ధన చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి యువనాయకుడు పుత్తాసాయి నరసింహారెడ్డి, మండల టీడీపీ నాయకులు, కార్యాకర్తలు పాల్గొన్నారు.

# నాగేళ్ళ ఈశ్వర్ రెడ్డికి నివాళులర్పించిన ప్రజా ప్రతినిధులు నాయకులు

### చికిత్స పొందుతూ పెండ్లూరు సర్పంచ్ భర్త మృతి

### చరవాణిలో కుటుంబానికి ధైర్యం చెప్పిన ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి, వైఎస్ భాస్కర్ రెడ్డి

వేముల మేజర్ న్యూస్::- వేముల మండలం, పెండ్లూరు గ్రామంకి చెందిన వైఎస్ఆర్సీపీ సీనియర్ నాయకులు నల్లచెరువు పల్లి మాజీ సింగల్ విండో ప్రెసిడెంట్, ప్రస్తుత సర్పంచ్ నాగేళ్ళ పార్వతమ్మ భర్త, వైఎస్ఆర్సీపీ యువ నాయకులు నాగేళ్ళ మహేశ్వర్ రెడ్డి తండ్రి అయిన నాగేళ్ళ ఈశ్వర్ రెడ్డి(70), గత నెలలో రోడ్డు ప్రమాదం వల్ల కడపలో చికిత్స పొందుతూ శనివారం రాత్రి మృతి చెందడంతో వారి స్వగృహం పెండ్లూరు వద్ద ఆదివారం ఉదయం వైఎస్ఆర్సీపీ వేముల మండల కన్వీనర్ నాగెళ్ళ సాంబశివ రెడ్డి, మాజీ జడ్పీటీసీ సత్య ప్రభావతమ్మ,వేముల జడ్పిటిసి కోకటం వెంకట బయపు రెడ్డి,వైఎస్ఆర్సీపీ వేంపల్లి మండల కన్వీనర్ కల్లూరు చంద్ర ఓబుల్ రెడ్డి,వేముల ఎంపీపీ చల్లా గంగాదేవి వెంకట నారాయణ, మాజీ జడ్పీటీసీ రాజారెడ్డి,పీసీబీ సభ్యులు శివ కృష్ణ రెడ్డి,వైస్ ఎంపీపీలు మల్ రెడ్డి,నరసింహ రెడ్డి,నల్లచెరువు పల్లి మాజీ సొసైటీ అధ్యక్షులు



పెరం గంగిరెడ్డి లు నాగెళ్ళ ఈశ్వర్ రెడ్డి(70) మృత దేహం కు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. విశయం తెలుసుకున్న కడప పార్లమెంట్ సభ్యులు వైయస్ అవినాష్ రెడ్డి, పులివెందుల నియోజకవర్గం ఇన్చార్జ్ వైయస్ భాస్కర్ రెడ్డి చరవాణి ద్వారా ఈశ్వర్ రెడ్డి కుమారుడు మహేశ్వర్ రెడ్డి, కుటుంబ సభ్యులతో మాట్లాడి కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈశ్వర్ రెడ్డి మృతి పార్టీకి తీరని లోటు అని, సుదీర్ఘ కాలం వైఎస్ కుటుంబ సభ్యులతో మూడుతరాల నుంచి రాజకీయాల్లో కీలకం గా వ్యవహరించారు అని ఆయన మృతి పార్టీకి వారి కుటుంబానికి తీరని లోటు అని వారు అన్నారు. ఈశ్వర్ రెడ్డి కుటుంబానికి వైఎస్ఆర్సీపీ పార్టీ అన్ని విధాల అండగా ఉంటుంది అని ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి అన్నారు. సర్పంచ్లు, ఎంపీటీసీలు వైఎస్ఆర్సీపీ నాయకులు అధికారులు గ్రామంకి చేరుకొని ఈశ్వర్ రెడ్డి మృత దేహానికి పులమాలలు వేసి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో ఎంపీటీసీ లు మల్ రెడ్డి,చంద్ర శేఖర్ రెడ్డి,రామచంద్ర రెడ్డి,చప్పిడి భాస్కర్ రెడ్డి,నాగప్ప, సుబ్బ రెడ్డి,పవన్ విశ్వర్ రెడ్డి,చల్లా సుదర్శన్ బాబు,రవి,ప్రవీణ్ కుమార్ రెడ్డి,చంద్ర,నారాయణ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, వంశి, సుదర్శన్ రెడ్డి, బలి రెడ్డి, నాయకులు కార్యకర్తలు అభిమానులు ఉన్నారు.

# మహానాడు విషయమై ఎమ్మెల్యేతో చర్చ



ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: స్థానిక నెహ్రూ రోడ్డులోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన గౌడ కార్పొరేషన్ చైర్మన్ వీరంగి గురుమూర్తి, టీడీపీ తొగట వీర క్షత్రీయ సాధికార సమితి రాష్ట్ర అధ్యక్షుడు మడక చక్రధర్ కడప జిల్లా నందు జరగబోయే తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మహానాడుకు సంబంధించి ప్రజలకు కావలసిన సౌకర్యాలు, ప్రొద్దుటూరు పట్టణం నందు ప్రజాప్రతినిధులు రాత్రి వేళ బస చేయడానికి కావలసిన వసతులు అంశాలపై ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డితో చర్చించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, తెదేపా పట్టణ అధ్యక్షుడు ఈ.వి. సుధాకర్ రెడ్డి, గౌడ సంఘం నాయకులు పాల్గొన్నారు.

# పెద్దమ్మ తల్లి దేవరలో పాల్గొన్న వైస్ చైర్మన్ బంగారు రెడ్డి



ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: పట్టణంలోని మోడంపల్లిలో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పెద్దమ్మ తల్లి దేవర మహోత్సవంలో స్థానిక నాయకుడు సిద్ధారెడ్డి రామిరెడ్డి (రమణారెడ్డి) పిలుపు మేరకు పాల్గొన్న మున్సిపల్ వైస్ ఛైర్మన్ పాతకోట బంగారు మునిరెడ్డి ముందుగా వారి నివాసం చేరుకుని కుటుంబ సభ్యులతో మాట్లాడి అనంతరం రామకృష్ణారెడ్డి నివా సం చేరుకుని వారి కుటుంబ సభ్యులతో ముచ్చటించి వారు ఇచ్చిన తేనేటిని స్వీకరిం చిన అనంతరం పలువురు కార్యకర్తల నివాసా లకు వెళ్లారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పాతకోట వంశీధర్ రెడ్డి, ప్రచార కమిటీ చైర్మన్ దేసు రామ్మోహన్ రెడ్డి, యువజన విభాగం అధ్యక్షులు ద్వార్శల గురునాథ్ రెడ్డి, సోషల్ మీడియా విభాగం కో కన్వీనర్ చైతన్య అరవేటి పాల్గొన్నారు.

# బస్టాండ్ వేలంపాటకు వాయిదాల గ్రహణం

ముద్దనూరు మేజర్ న్యూస్:

ముద్దనూరు గ్రామపంచా యతీకి సంబంధించిన బస్టాండ్ వేలంపాటకు వాయిదాల గ్రహణం పట్టింది. ఫలితంగా బస్టాండ్ వేలంపాట వాయిదాల మీద వాయిదా లు పడుతూనే సాగిన విషయం విధితమే. ఇప్పటికీ నాలుగు సార్లు వాయిదా పడడం జరిగింది. మొదటిసారి నిర్వహించిన వేలం పాటలో, బస్టాండ్ వేలంపాటకు సంబంధించి సర్కారు వారి వేలంపాట మొత్తం ఎక్కువగా ఉన్నదన్న భావంతో దానిని పెద్ద మొత్తంగా భావించి వేలంపాటను పాడేందుకు ఎవ్వరూ ముందుకు రాకపోవడం జరిగింది. దీంతో వేలంపాట వాయిదా పడింది. ఇలా ఒకసారి కాదు ముద్దనూరు గ్రామపంచాయతీ వారు గతంలో నిర్వహించిన నాలుగు సార్లు బస్టాం డ్ వేలంపాట వాయిదాల మీద వాయిదాలు పడుతూనే పోవడం జరిగింది. దీంతో ఈ బస్టాండ్ వేలంపాట ద్వారా ముద్దనూరు గ్రామ పంచాయతీకి వచ్చే ఆదాయం రాకుండా పోయింది. ఫలితంగా గ్రామపంచాయతీ కి వచ్చే ఆదాయానికి బ్రేక్ పడింది. గత సంవత్సరం అంతకు ముందు జరిగిన బస్టాండ్ వేలంపాటకు సంబంధించి అప్పట్లో ఈ బస్టాండ్ వేలంపాట పాటాదారుల మధ్య పోటా పోటీగా జరిగేది. దీంతో గ్రామ పంచాయతీకి సంబంధించిన అన్ని వేలం పాటల కంటే అత్యధిక ఆదాయం కేవలం ఈ బస్టాండ్ వేలంపాట ద్వారానే వచ్చేది. అయితే ప్రస్తుత సంవత్సరం గతానికి భిన్నంగా బస్టాండ్ వేలం పాట జరిగి వాయిదా పడుతూ వస్తున్న విషయం తెలిసిందే. బస్టాండ్ వేలం పాటకు ప్రస్తుత పరిస్థితులు అనుకూలంగా లేవన్న కారణంగానే, వేలం పాట సాగలేదన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఎక్కువ మొత్తానికి వేలం పాట పాడి దక్కించుకున్నా, తిరిగి అంత మొత్తం వసూలు కాదన్నా అభిప్రాయాలతో వేలంపాటలో పాల్గొనేందుకు ఎవరు ముందుకు రాని కారణంగానే వేలంపాట వాయిదాల మీద వాయిదాలు పడుతూ పోవడం జరిగింది. ఇది ఇలా ఉండగా ముద్దనూరు గ్రామపంచాయతీ కి సంబంధించిన జంతువద శాల వేలంపాట కూడా వాయిదా పడ్డ విషయం తెలిసిందే. ఈ జంతువధ శాల వేలం పాటకు సంబంధించి గతంలో నిర్వహించిన వేలంపాటలో కేవలం ఒకే ఒక్కరు డిపాజిట్ కట్టిన కారణంగా వాయిదా పడడం జరిగింది. ఫలితంగా రెండు వేలంపాటలకు అటు బస్టాండ్ వేలం పాట ఇటు జంతువులశాల వేలం పాటలకు ముద్దనూరు గ్రామపంచాయతీ అధికారులు వేలం పాటలను నిర్వహించాల్సి ఉంది.

# నేడు పలు సబ్ స్టేషన్లలో విద్యుత్ అంతరాయం

లింగాల మేజర్ న్యూస్: లింగాల మండలంలోని పలు సబ్స్టేషన్లలో విద్యుత్ అంతరాయం సోమవారం మధ్యాహ్నం నుంచి లింగాలలో 33 కేవి లైన్ వర్క్ జరుగుతున్న కారణంగా మధ్యాహ్నం 3.00 గంటల నుండి సాయంత్రం 6.00 గంట వరకు 33 కేవి లింగాల, రామనూతల పల్లి గుణకనపల్లి సబ్ స్టేషన్లకు విద్యుత్ సరఫరా అంతరాయం ఏర్పడుతుంది. కావు రైతు సహకరించాలని లింగాల, వెలిదండ్ల, విద్యుత్ ఏఈ, రమేష్‌బాబు తెలిపారు.

# సిఎస్ఐ చర్చి స్త్రీల మైత్రి ఎన్నికలలో వీరదాసరి వసుంధర పాల్ ఘనవిజయం

బద్వేల్ మేజర్ న్యూస్.. బద్వేలు సిఎస్ఐ సెయింట్ పాల్ టౌన్ చర్చ్ స్త్రీల మైత్రి ఎన్నికలలో వీరదాసరి వసుంధర పాల్ ఘన విజయం సాధించారు. ఆదివారం సాయంత్రం బద్వేలులోని సీఎస్ఐ సెయింట్ పాల్స్ టౌన్ చర్చిలో స్త్రీల మైత్రి ఎన్నికలు జరిగాయి. 50 మంది ఓటర్లు ఉండగా వీర దాసరి వసుంధర పాల్, కరాటి సంపూర్ణ ఎన్నికలలో పోటీపడ్డారు. అత్యంత ఆసక్తికరంగా జరిగిన ఎన్నికలలో వీరదాసరి వసుంధర పాల్ 35 ఓట్లు సాధించి ఘన విజయం పొందగా, కరాటి సంపూర్ణ 14 ఓట్లు సాధించారు. ఒక్క ఓటు చెల్లుబాటు కాలేదు. దాదాపు 20 సంవత్సరాలనుండి ఎప్పుడూ స్త్రీల మైత్రికి ఎన్నికలు జరగలేదు. స్త్రీల మైత్రి ట్రెజరర్‌గా పెద్దిటి రోజీ పార్వతి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సెక్రటరీ, ట్రెజరర్ గా ఎన్నికైన వీరదాసరి వసుంధర



పాల్, పెద్దిటి రోజీ పార్వతి మాట్లాడుతూ తమపై నమ్మకంతో గెలిపించిన స్త్రీల మైత్రి సభ్యులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ మూడేళ్ల కాలంలో సంఘంలో స్త్రీల మైత్రిని అభివృద్ధి చేయడంలో క్రియాశీలక పాత్ర పోషిస్తామన్నారు. ఎన్నో ఏళ్లుగా సాంప్రదాయంగా వస్తున్న ఏకగ్రీవ ఎన్నిక పద్ధతికి ఈసారి తిలోదకాలిచ్చి కోటికి నిలిపినప్పటికీ సంఘ సభ్యులు తమను ఆదరించడం గర్వంగా ఉందన్నారు.

# మే 20 సమ్మె జయప్రదం కోసం రౌండ్ టేబుల్ నిర్వహించిన ఎల్ఐసి యూనియన్ నాయకులు

కడప సిటీ మేజర్ న్యూస్ కేంద్ర ప్రభుత్వం అమలులోకి తీసుకురానున్న లేబర్ కోడ్ లకు వ్యతిరేకంగా, ప్రభుత్వ రంగ సంస్థల రక్షణ కోసం, అందరికీ పాత పెన్షన్ పథకం అమలు చేయాలని కోరుతూ తలపెట్టిన మే 20 దేశవ్యాప్త సమ్మె జయప్రదం చేయాలని ఎల్ఐసి ఉద్యోగుల సంఘం జోనల్ సంయుక్త కార్యదర్శి జి.తిరుపతయ్య పిలుపునిచ్చారు. స్థానిక బ్రాంచ్ కార్యాలయ ఆవరణలో జరిగిన ఉద్యోగ సంఘాల రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర కార్మిక సంఘాలు, ఎఐఐఇఎ లాంటి స్వతంత్ర కార్మిక సంఘాలు, బ్యాంకింగ్ యూనియన్లు ఇచ్చిన పిలుపుమేరకు కొట్లాదిమందితో మే 20 జరుగుతుందని అన్నారు. 100% ఎఫ్డిఐ పేరుతో దేశంలోకి విదేశీ ఇన్సూరెన్స్ కంపెనీలను అనుమతించబోతున్నారని అన్నారు. ఇదే జరిగితే, జాతీయకరణకు ముందునాటి అక్రమాలు మళ్లీ పునరావృతం అవుతాయని ఆందోళన వ్యక్తం చేశారు. కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు ఉద్యోగుల ఆందోళనలకు తలఒగ్గి పాత పెన్షన్ స్కీమ్ ను అమలు చేస్తున్నాయని అన్నారు. ఇదే పద్ధతిలో కేంద్ర ప్రభుత్వం, రెండు తెలుగు రాష్ట్ర ప్రభుత్వాలు కూడా పాత పెన్షన్ స్కీమ్ అమౌంట్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రిటైర్మెంట్లు విపరీతంగా పెరిగిపోయి పని భారం పెరుగుతోందని, తక్షణమే నూతన నియామకాలు చేపట్టాలని కోరారు. ఎల్ఐసి ఉద్యోగుల సంఘం డివిజన్ అధ్యక్షుడు అవధానం శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి రఘునాథరెడ్డి, సిఐటియు జిల్లా అధ్యక్షుడు కామనూరు శ్రీనివాసులు రెడ్డి, యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మీరాజా, బ్యాంకింగ్ యూనియన్ల నాయకులు లలిత, అజీజ్, జగదీశ్వర్ రెడ్డి, మెడికల్ రెప్స్



యూనియన్ కార్యదర్శి రామానుజుల రెడ్డి, అంగన్వాడి యూనియన్ జిల్లా కార్యదర్శి లక్ష్మీదేవి, మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కంభం చెన్నయ్య, ఈపీఎస్ పెన్షనర్స్ అసోసియేషన్ రాష్ట్ర నాయకుడు రామకృష్ణారెడ్డి, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి దస్తగిరి రెడ్డి, ఎల్ఐసి క్లాస్ 1 అధికారుల సంఘం ప్రధాన కార్యదర్శి చంద్రపాల్, పెన్షనర్స్ అసోసియేషన్ కార్యదర్శి సుధీకర్ సమ్మెకు సంఘీభావం వ్యక్తం చేశారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో ఎల్ఐసి యూనియన్ నాయకులు అక్బర్ బాషా, వసుప్రద, వారిజాతమ్మ, కే సి ఎస్ రాజు, జి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# 6వ రోజుకు చేరిన వేసవి విజ్ఞాన శిబిరం



చాపాడు మేజర్ న్యూస్ : వేసవి విజ్ఞాన శిబిరం శిక్షణా తరగతులు ఆదివారం 6వ రోజుకు చేరాయి. చాపాడు కేంద్ర శాఖా గ్రంథాలయాధికారి రవిశంకర్ రెడ్డి ఆధ్య ర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా కృష్ణారెడ్డి పాల్గొన్నారు. అనం తరం కృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రతి రోజు గ్రంథాలయానికి వచ్చి మహనీయుల జీవిత విశేషాలు, వైజ్ఞానిక పుస్తకాలు చదివి స్ఫూర్తి గా నిలవాలన్నారు. తదుపరి విద్యార్థులకు నీతికథలు వాటికీ సంబంధిం చి భావాలను వివరిం చారు. తెలుగు వ్యాకరణం ప్రాముఖ్య తపై శిక్షణ ఇచ్చారు. వివిధ స్కూళ్ల నుండి 15మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్య క్రమంలో కృష్ణారెడ్డితో పాటు గ్రంథాలయ అధికారి శివశంకర్ రెడ్డి పాల్గొన్నారు

# ముగిసిన గంగమ్మ జాతర వేడుకలు

## వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే సుధాకర్ యాదవ్





దువ్వూరు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని మనేరాంపల్లె, ఏకోపల్లె గ్రామాల లో శుక్రవారం నుంచి ఆదివారం వరకు (ఆవుల పబ్బం) ఘనంగా నిర్వహించారు. ఈ గంగమ్మ జాతరను మూడు రోజులు ఆయా గ్రామాలలో ఘనంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. వివిధ రాజకీయ పార్టీ నాయకులు హాజరై స్వామి వారిని దర్శించుకున్నారు. ఆయా గ్రామాలలో ఆదివారము గంగమ్మ, పెద్దమ్మ,పోలేరమ్మ, మల్లెలమ్మ తల్లులకు పెద్ద ఎత్తున సమర్పించారు. ఈ సంవత్సరం సకాలంలో వర్షాలు కురిసి, పంటలు బాగా పండాలని గంగమ్మ తల్లిని వేడుకు న్నారు. మైదుకూరు శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్, మండల టిడిపి కన్వీనర్ బోరెడ్డి వెంకటరమణారెడ్డి, టిడిపి నాయకులు కారపురెడ్డి సంజీవరెడ్డి, కోట ప్రసాద్ రెడ్డి, వైఎస్ ఆర్సిపి నాయకులు ఇరగంరెడ్డి శంకర్ రెడ్డి, సంఘన లక్ష్మీనారాయణ రెడ్డి, సంఘన హరినాధ రెడ్డి, ఇరగంరెడ్డి పద్మనాభరెడ్డి, వివిధ రాజకీయ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అఖిలభారత రెడ్డి సంఘం రాష్ట్ర నాయకులు నారుపల్లె జగన్‌మోహన్ రెడ్డి పాల్గొన్నారు. గంగమ్మ తల్లిని దర్శిం చుకుని పూజా కార్యక్రమంలో పాల్గొని,అమ్మవారికి కార్యకర్తలను చెల్లించారు.





# ఘనంగా చౌడేశ్వరి దేవి జ్యోతి మహోత్సవం

సింహాద్రిపురం మేజర్ న్యూస్ పులివెందుల నియోజకవర్గం సింహాద్రిపురం బై పాస్ రోడ్డులో కొత్త చౌడేశ్వరి దేవి ఆలయం వద్ద ఆదివారం ఘనంగా జ్యోతి మహోత్సవ కార్యక్రమం ప్రారంభమైంది. ఈ కార్యక్రమాల్లో భాగంగా ఉదయాస్తమాన ఆదివారం 5గంట లకు ప్రారంభమైన ఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. మరో ప్రక్క పెద్దమ్మ ఆలయం వద్ద దర్శనానికి అధిక సంఖ్యలో భక్తులు క్యూ కట్టారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆలయాలకు దానం విశేష ఫలదాయకం



కడప రూరల్ మేజర్ న్యూస్: సనాతన ధర్మంలో దానాని కి ఎంతో ప్రాముఖ్యత ఉంది. రకరకాల దానాలు వాటికి ఫలితాలు కూడా పురాణాలలో ఉన్నాయి. ధర్మ కార్యాలకు దానం చేయాలని చాలామంది భావిస్తుంటారు. ఆలయ నిర్మాణం కూడా ధర్మకార్యం కిందికే వస్తుంది. కనుక కొందరు కొత్తగా ఆలయాలు నిర్మిస్తుంటే దానికి ఆర్థిక సాయం చేయడం పరిపాటి. అలాగే రకరకా లుగా ధ్వజ స్తంభం ఒకరు, మకర తోరణం మరొకరు, బయట మండప నిర్మానానికి ఇంకొకరు సాయం చేయడం కూడా కనిపిస్తుం ది. అయితే దేవాలయానికి ఎటువంటి దానం చేస్తే ఎటువంటి పుణ్యఫలం లభిస్తుందో విష్ణు ధర్మోత్తర పురాణంలో ఉందని పెద్దలు చెబుతారు. మన ఆలయాలలో దేవునికి పవిత్రంగా అర్చనాదులు చేయడం కనిపిస్తుంది, గాని ఆలయాలు శుభ్రంగా ఉంచ డంలో కొంత అశ్రద్ధ కనిపిస్తుంటుంది. ఆలయ గోడలకు వేల వేయించడం, ప్రాగణాన్ని శుభ్రం చేసి ముగ్గుల తో అలంకరించడం వంటివి చేస్తే విష్ణులోకప్రాప్తి లభిస్తుందని పురాణా లు చెబుతున్నాయి. ఆల యాలకు వివిధ వస్తువులు దానం చేయడం వల్ల వేర్వేరు ఫలితాలు ఉన్నాయి.

**ఏ దానం వల్ల ఏ ఫలం**

శంఖ దానం వల్ల విష్ణు లోక ప్రాప్తి.

గంట దానం చేస్తే గొప్ప కీర్తి, గజ్జలను, మువ్వలను ఇస్తే సౌభాగ్యం .

ఆలయ ప్రాంగణంలో పందిళ్లు నిర్మిస్తే కీర్తి, ధర్మబుద్ధి కలగడానికి దోహదం.

పతాకాలను ఇస్తే సకల పాపాల నుండి విము క్తుడై వాయు లోకాన్ని పొందుతాడు. (పథకాలు గాలిలో ఎగురుతాయి కనుక ఆ లోకానికి వెళతారు) ఆ పతాకాలవల్ల ఆలయానికి ఎంత శోభ వస్తుందో అంత కీర్తిని పొందుతారు.

ఆలయంలో వేదికను నిర్మించి ఇచ్చినవాడు భూస్వామి అవుతాడు.

కుండను ఇచ్చేవాడు వరుణ లోకాన్ని పొందు తాడు. నాలుగు కళాశాలను దానం ఇచ్చినవాడు సుఖాన్ని అనుభవిస్తారు.

కమండలాన్ని దానం చేస్తే గోదాన ఫలితం.

వట్టివేళ్లతో తయారు చేసిన చాపలు వంటివి ఇస్తే సర్వపాపాలు నశిస్తాయి.

ఆలయంలో గోవులను మేపటానికి గోపాల కుడిన ఇస్తే సర్వ పాపాలు నశిస్తాయి.

దేవుడికి ఆసనాన్ని సమకూరిస్తే సర్వత్ర ఉత్తమ స్థానం.

పాద పీఠ దానం ఉత్తమ గతికి దారితీస్తుంది.

ధ్వజ సమర్పణతో కీర్తికి అవకాశం.

దేవుడికి ముఖానికి అలంకరించే సుగంధ ద్రవ్యాలను ఇస్తే ఉత్తమ రూపం పొందుతాడు.

చిన్న, చిన్న పాత్రను ఇస్తే యజ్ఞం చేసినంత ఫలం.

ధాన్యం, బంగారం, వెండి ఇతరలోహాలు ఇస్తే పుణ్య ఫలితాన్ని పొందుతారు.

పాడి ఆవును ఇస్తే గోలోక ప్రాప్తి లభిస్తుంది.

# రంగసముద్రం చెరువు సర్వే చేసి అక్రమ దారులపై చర్యలు తీసుకోవాలి

## హ్యూమన్ రైట్స్ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ

పోరుమామిళ్ల మేజర్ న్యూస్

పోరుమామిళ్ల మండలంలో రంగసముద్రం చెరువును కాపాడాలని ఆంధ్రప్రదేశ్ లోకాయుక్త కోర్ట్ నందు కేసు నమోదు చేసి నట్లు హ్యూమన్ రైట్స్ రాష్ట్రజాయింట్ సెక్రటరీ ముత్యాల ప్రసాదరావు పేర్కొన్నారు. పోరుమామిళ్ల మండలం రంగ సముద్రం చెరువు దాదాపు 279 ఎకరములు చెరువు ఆక్రమణ చేసి దానిలో దొంగ పట్టాలు సృష్టించుకుని చెరువు మొత్తం ఆక్రమణకు గురి కావడం జరిగినది. పోరుమామిళ్ల మండల. తాసిల్దార్ చెరువు ఆక్రమణ వాస్తవమని పూర్తి సమాచారంతో కలెక్టర్‌కు నివేదిక పంపిన తర్వాత కలెక్టర్ పట్టాలను రద్దుపరిచి చెరువు ఆక్రమణ వెంటనే తొల గించ మని ఆదేశాలు ఇచ్చినప్పటికీ ఇరిగేషన్ అధికారులు మరియు రెవిన్యూ అధికారులు ఒకరి మీద ఒకరు నెపం పెట్టుకుని నిర్లక్ష్యం చేస్తున్నారని తెలిపారు. చెరువును సర్వే చేసి అక్రమ దారు లపై కేసు నమోదు చేసి చెరువు కాపాడాలని ఆయనతెలిపారు.

# భక్తి శ్రద్ధలతో గంగా జయంతి



రాజుపాళెం,మేజర్ న్యూస్: భక్తుల కోరికలు తీర్చే కల్ప తరువు గ్రామదేవత గం గమ్మ జయంతి ఉత్సవాలు ఆది వారం అర్కట వేముల గ్రామం లోని పాత గంగమ్మ ఆలయం వద్ద అత్యంత వైభవంగా నిర్వ హించారు ఉదయం నుండే అమ్మవారికి ప్రత్యేక పూజలు అభిషే కాలు ఘనంగా జరిగాయి పెద్ద ఎత్తున మహిళలు ఎంతో భక్తి శ్రద్ధలతో గ్రామదేవతకు పూజలుచేశారుగంగా జయంతి సందర్భంగా గ్రామ దేవత ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చారు పూజా కార్య క్రమాల అనంతరం ఇక్కడికి వచ్చిన భక్తులకు కేసరి పెరుగన్నం చిత్రా న్నం ప్రసాదలను అందజేశారు రాత్రి ఆలయం వద్ద భజన కార్య క్రమాలు నిర్వహించారు

# ఫర్నీచర్ షాప్‌లో అగ్ని ప్రమాదం



ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: పట్టణంలోని పాత బీవీఎస్ సినిమా హాలుదగ్గర వున్న బాహుబలి ఫర్నిచర్ షాపు నందు షార్ట్ సర్క్యూట్ వలన అగ్ని ప్రమాదం సంభ విం చిందని సహాయ జిల్లా అగ్నిమాపక అధికారి ఏ. రఘునాథ తెలి పారు. ఈ ప్రమా దం లో సుమారు 30 వేలు నష్టం సంభవించింది అని యజమాని తెలిపా రన్నారు. ప్లాస్టిక్ డైనింగ్ టేబులు, చైర్లు అగ్ని ప్రమాదమునకు గురి అయినట్లు వివరించారు.

# సంక్షేమ విద్యా సహాయకుల ప్రమోషన్ల చేపట్టాలి

కలసపాడు మేజర్ న్యూస్: రాష్ట్ర వ్యాప్తంగా సచివాలయ వ్యవస్థలొవిదులు నిర్వస్తున్న దాదాపు 11000 మంది సంక్షేమం విద్యా సహాయకుల ప్రమోషన్ ఛానల్ పై వీలైనంత త్వరగా స్పష్టత ఇవ్వాలని సీనియర్ అసిస్టెంట్ పే స్కేల్‌కి సమానమైన హోదాతో సంక్షేమ శాఖ లలో పదోన్నతి కల్పించాలని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రివర్యులు శ్రీ డోలా బాల వీరాంజనేయ స్వామిని ఒంగోలు లోని వారి స్వగృహంలో గ్రామ వార్డ్ సచివాలయ ఉద్యోగుల ఐక్య సంక్షేమ సంఘంఅధ్యక్షులు గుజ్జల రాజ్యలక్ష్మి, కార్య నిర్వాహక అధ్యక్షులు శ్రీ పొట్టేటి సిద్దేశ్వర రెడ్డిలు కలిసి వినతి పత్రం అందజేశారు. మంత్రి సానుకూలంగా స్పందిస్తూ త్వరలోనే మీకు మంచి జరిగేలా ప్రమోషన్ ఉంటుంది అని వీలైనంత ఎక్కువ మందికి అవకాశం కల్పిస్తామని ఈ సందర్భంగా తెలియజేసారు. త్వరలోనే సచివాలయ ఉద్యోగులకు సాధారణ బదిలీలు కూడా ఉంటాయని కూడా తెలిపారు..



# రాష్ట్ర ప్రభుత్వం రైతులకు కనీస మద్దతు ధరను ప్రకటించాలి

## షేక్. మహబూబ్ బాష



పెండ్లిమర్రి,, మేజర్ న్యూస్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రైతులు సాగు చేసి పండించిన పంటకు కనీస మద్దతు ధరలు లభించక రైతులు రోడ్డెక్కి ఆందోళన చేస్తున్నా వారి గోడు పట్టించు కోవడం లేదని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు షేక్ మహబూబ్ బాషా ఆరోపించారు.... కనీస మద్దతు ధరలు లభించక, పెట్టిన పెట్టుబడులు రాక, రైతులు అప్పుల ఊబిలోకి కూరుకుపోతున్నారని మిరప, పత్తి, జొన్న, కందులు, మినుములు, పెసలు, మొక్కజొన్న, సజ్జలు, రాగులు, వేరుశెనగ, టమోటా, అరటి, చీని, పొగాకు ఇలా ఏ పంట చూసినా కనీస మద్దతు ధరలు రావడం లేదని,. రాష్ట్ర ప్రభుత్వం చొరవ చూపి, మార్కెట్లో కనీస మద్దతు ధర వచ్చే విధంగా జోక్యం చేసుకోవా లన్న కనీస బాధ్యతను విస్మరించారని. రాష్ట్ర ప్రభుత్వం మిర్చి, విషయంలో కూడా రైతులను నమ్మించి మోసం చేసిందని. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి రైతులకు కనీస మద్దతు ధర కల్పించాలని కడప జిల్లా పెండ్లిమర్రి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు షేక్. మహబూబ్ బాషా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# తాటి ముంజలు తీసుకోవడం వేసవిలో ఉపశమనం

## అధికంగా తీసుకోవడం శ్రేయస్కరం అంటున్న వైద్య నిపుణులు



దువ్వూరు, మేజర్ న్యూస్ : తాటి ముంజలు వేసవికాలం లో దొరికే ముఖ్యమైనపండ్లలో ఒకటి. సూర్యుడు ఎర్రటి ఎండలతో పరుగులు పెడుతున్నాడు. ఉదయం 9 నుంచి సాయంత్రం 5 వరకు ఎండ ఉక్కపాత వడగలుపులు చెమట ధారలతో ప్రజలు ఉక్కిరిబిక్కిరి అయిపోతున్నారు. విబిన్న వాతావరణ పరిస్థితులు సృష్టించే పకృతి వాటిని ఎదుర్కొనే ఉపాయాలను బోధిస్తుంది అలా ఎండల భారి నుంచి తప్పించుకోవడానికి ప్రకృతి తాటి ముంజ లను ప్రసాదించింది కేవలం ఎండాకాలంలో మాత్రమే దొరికే ఇవి ఎండ వేడిమి నుంచి కాపాడడమే కాకుండా అనేక ఆరోగ్య గుణాలు కూడా కలిగి ఉన్నాయని వైద్య నిపుణులు చెబుతున్నారు. చూడడానికి జల్లీలా నోట్లో వేసుకుంటే కరిగిపోయేలా ఉండే వీటి లోపల భాగంలో నీరు ఎక్కువగా ఉంటుంది అందువల్ల శరీరానికి చలువ చేస్తుంది అందుకే వాటిని ఐస్ యాపిల్ అని పిలుస్తారు.ఎండాకాలం తాటి ముంజలు అధికంగా తీసుకోవడం ద్వారా వడదెబ్బతో పాటు అనేక ఆరోగ్య సమస్యల నుంచి తప్పించుకోవచ్చని వారు తెలిపారు. గత కొద్ది రోజుల నుండి ఇవి మండల కేంద్రమైన దువ్వూరు తో పాటు కానగుడూరు గ్రామాలలో దొరుకుతున్నాయి.దువ్వూరు మండల పరిధిలోని కృష్ణం పల్లె, బయనపల్లె, నంద్యాల జిల్లా చాగలమర్రి మండలంలోని చిన్న మంగలి, పెద్ద వంగలి పరిసర ప్రాంతాల్లో తాటి చెట్లు ఉన్నాయి. అలాగే బయట ప్రాంతాల నుంచి " పలువురు వ్యాపారులు తాటి ముంజలను తెచ్చి విక్రయిస్తున్నారు ఒక డజన్ తాటి ముంజలు 80 రూపాయల నుండి 100 రూపాయల వరకు విక్రయిస్తున్నామని తాటి ముంజలు అమ్మేవారు తెలియజేశారు. వేసవి తాపం నుంచి ఉపశమ నం పొందడానికి తాటి ముంజలు ఎంతగానో ఉపయోగపడ తాయి వాటిలో తేమశాతం అధికంగా ఉండటం వలన వాటిని తగ్గుతుంది తప్పించుకోవచ్చు శరీర ఉష్ణోగ్రతను అదుపులో పెడతాయి శరీరం డిహైడ్రేట్ కాకుండా కాపాడుతాయి. వీటిలో ఎక్కువ తేమ తక్కువ కొవ్వు ఉండడంతో అవి త్వరగా జీర్ణమై యాసిడిటీ పొట్ట ఉబ్బరం తగ్గి జీర్ణ ప్రక్రియను సజావుగా చేస్తుంది చిన్నారులు హృద్రోగులు షుగర్ కలిగిన వారు అధిక బరువుతో బాధపడే వారికి ఇవి ఎంతగానో మేలు చేస్తాయి. తాటి ముంజలో ఎక్కువగా ఉండే పొటాషియం బిపిని కంట్రోల్ చేస్తుంది తద్వారా గుండె జబ్బులను నివారిస్తుంది అంతేకాకుండా శరీరంలోని హానికర వ్యర్థాలను బయటికి పంపడంతో పొటాషియం ఎంతగానో సహాయపడుతుంది దొరికినంతకాలం తాటి ముంజలను క్రమం తప్పకుండా తినడం వలన శరీరంలో పేరుకు పోయిన చెడు కొలెస్ట్రాలను తగ్గించి మంచి కొలెస్ట్రాలను పెంచుతుంది లివర్ సమస్యలను అధిగమించవచ్చు తాటి ముంజలు మహిళలకు ప్రకృతి ప్రసాదించిన వరం లాంటిది వారిలో ఎక్కువగా కనిపించే రొమ్ము క్యాన్సర్ రాకుండా చూడడంతో తాటి ముంజలు అద్భుతంగా పనిచేస్తాయి వైద్యులు చెబుతున్నారు రొమ్ము క్యాన్సర్ కారక పెట్రో కెమికల్స్ ఆంథోసైనిక్ లాంటి వాటిని నిర్మూలిస్తాయి అనేక అధ్యయనాలు వెల్లడించాయి వేసవిలో ఎక్కువగా సమయం ఆరుబయట ఆడుకునే చిన్నారులు కనిపించే దద్దుర్లు వంటి చర్మ సమస్యలను సైతం తాటి ముంజలు తగ్గిస్తాయని వైద్యశాస్త్రం చెబుతోంది దద్దుర్లపై తాటి ముంజలపై మర్ధన చేస్తే దద్దుర్లు తగ్గిపోతాయి అని పెద్దలు తెలియజేస్తున్నారు.

# చదువుతోనే మంచి భవిష్యత్తు

## కష్టాలనైనా, కన్నీళ్లనైనా కడతేర్చేది చదువే



కడప సిటీ మేజర్ న్యూస్ విద్యార్థులు చక్కగా చదువుకుంటేనే వాళ్లకు మంచి భవిష్యత్తు ఉంటుందని, కష్టాలనైనా ,కన్నీళ్ళనైనా కడతేర్చేది చదువు ఒక్కటేనని జనవిజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు సమీర్ బాష తెలిపారు. కడప జిల్లా కేంద్ర గ్రంథాలయంలో సమ్మర్ క్యాంపు లో భాగంగా 6వ రోజున గ్రంథాలయ సెక్రెటరీ అమీరుద్దీన్ పర్యవేక్షణలో విద్యార్థులకు పాటలు ,యోగా, డ్యాన్స్ విషయాల మీద తరగతులు నిర్వహించారు. జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు సమీర్ బాష ఈ కార్యక్రమంలో పాల్గొని చదువు యొక్క ప్రాధాన్యతను వివరిస్తూ చదువుకోవడం వల్ల జ్ఞానం కలుగుతుందని, జ్ఞానం వల్ల లక్ష్య సాధన దిశగా ముందుకు వెళ్లి గమ్యాన్ని చేరుకోవచ్చు అని పాట రూపంలో పాడి వినిపించారు. బడి అంటే జైలు అనే భయాన్ని వదిలి బడి అంటే అమ్మ ఒడిగా భావించి ప్రతి ఒక్కరూ పాఠశాలకు వెళ్లి బాగా చదువుకోవాలని, అంబేద్కర్ గారు చక్కగా చదువుకొని గొప్పవారైనారని ,భారత రాజ్యాంగాన్ని రాసి బాబా సాహెబ్ అయ్యారని తెలిపారు. ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ భారతి యోగాభ్యాసము, ఆసనాలు ఎలా వేయాలి? అవి వేసేటప్పుడు ఎలాంటి జాగ్రత్తలు పాటించాలి అనే విషయాల మీద విద్యార్థులకు అవగాహన కల్పించారు. డాన్స్ టీచర్ వర్షిని విద్యార్థులకు డ్యాన్స్ లోని మెలకువలు నేర్పించారు. ఈ కార్యక్రమానికి పట్టణం లోని వివిధ పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు అధిక సంఖ్య లో పాల్గొన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ లైబ్రేరియన్ ఎలిశెట్టి పవన్, లైబ్రరియన్స్ సుబ్రహ్మణ్యం, సురేష్, జేమ్స్ సుబ్బమ్మ, రమణ విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# రోజు రోజుకి పెరిగిపోతున్న ట్రాఫిక్



జమ్మలమడుగు మేజర్ న్యూస్: జమ్మలమడుగు పట్టణంలో రోజురోజుకీ పెరిగిపోతున్న ట్రాఫిక్ ముఖ్యంగా టు వీలర్ వాహనాలు ఎక్కడ పడితే అక్కడ ఆపడం వలన వాటి ద్వారా ప్రభుత్వ ప్రైవేట్ బస్సులు నిపుదలకు చోటు లేక నడిరోడ్డుపైనే నిలబడడం వలన ట్రాఫిక్ సమస్య తలెత్తుతుందన్నారు.అంతే కాకుండా షేర్ ఆటోలు తోపుడు బండ్లు కూల్ డ్రింక్ షాపులో వద్దా ఎండ వేడి తట్టుకోలేక ప్రయాణికులు ఆయా బస్సు స్టాండ్ వద్దకు వెళు న్నారు.నిత్యం రద్దీతో ఉన్న తాడిపత్రి , కోయిలకుంట్ల, ఆళ్లగడ్డ బస్సు స్టాప్ లు నిత్యం ప్రయాణికులతో కిటకిటలాడుతూ రద్దీగా ఉండడం వలన ట్రాఫిక్ సమస్య ఎక్కువైందన్నారు. వీటి వలన టూ వీలర్ వాహనదారులు వాహనాలు అడ్డంపెట్టి వారి వారి పనులు చూసు కుంటూ వెళ్తున్నారు. అలాగే పెద్ద పెద్ద ట్రక్కు లాంటి లారీలు టిప్పర్లు ఇదే రూట్ న వెళ్తున్నాయన్నారు. అంతేకాకుండా తాడిపత్రి బస్ స్టాప్ వద్ద నాలుగైదు పరిటిలేజర్ (ఎరువుల) షాపులు ఉండటం వలన ఆ షాపులో వద్దకు లోడింగ్ చేయడానికి వచ్చే లారీల వలన ట్రాఫిక్ సమస్య ఎక్కువ కావడం జరుగుతుంది.అంతేకాకుండా అక్కడ ఉన్నటు వంటి చిన్న చిన్న షాపులను మున్సిపల్ కాలువ మీద ఉండటం వలన బస్సు ఆపుకోవడానికి స్థలం లేకపోవడం ప్రయాణికులతో రద్దీగా ఉండేటువంటి తాడిపత్రి బస్ స్టాప్ ప్రయాణికులతో నిత్యం రద్దీగా ఉందన్నారు.మళ్లీ తోపుడు బండ్లు అక్కడెక్కడే తిరుగుతూ ఉండడం ట్రాఫిక్ సమస్య ఎక్కువ అవుతుందన్నారు.మరీ ముఖ్యంగా తోపుడుబండ్లను రోడ్డుకు అడ్డంగా లేకుండా పూర్తిగా పక్కన పెడితే బాగుంటుంది.వీటి పైన మున్సిపల్ అధికారులు, పోలీస్ అధికారులు, ఆర్టీసీ అధికారులు చర్యలు తీసుకోవాలని ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరుకుంటున్నారు.

# సీపెట్ డిప్లొమా కోర్సులకు దరఖాస్తుకు 29వ తేదీ ఆఖరు

జమ్మలమడుగు మేజర్ న్యూస్: భారత ప్రభుత్వ విద్యా సంస్థ "సీపెట్ - విజయవాడ" లో ఉద్యోగ కల్పనే లక్ష్యముగా 10వ తరగతి పాస్ అయిన విద్యార్థులకు 3 సం.ల వ్యవధి గల డిప్లొమా ఇన్ ప్లాస్టిక్స్ టెక్నాలజీ (డీపీటీ), డిప్లొమా ఇన్ ప్లాస్టిక్స్ మౌల్డ్ టెక్నాలజీ (డీపీఎంటీ), బి.యస్సీ విద్యార్థులకు 2 సం.లు వ్యవధి గల పోస్ట్ గ్రాడ్యుయేట్ డిప్లొమా ఇన్ ప్లాస్టిక్స్ ప్రాసెస్సింగ్ అండ్ టెస్టింగ్ (పిడిజి - పిపిటి) అనే 3 కోర్సులను అందిస్తున్నారు. కళాశాల ప్రాంగణంలోనే విద్యార్థినీ విద్యార్థులకు విడివిడిగా హాస్టల్ వసతి, నిబంధనలను అనుసరించి అర్హులైన విద్యార్థులకు ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం నుంచి "ఫీజు రీయింబర్స్మెంట్" సదుపాయాలు ఉన్నాయని, దరఖాస్తుకై మే 29.2025తో గడువు ముగుస్తున్నదని, విద్యార్థులు వెంటనే దరఖాస్తు చేసుకోవాలని డైరెక్టర్ హెడ్ డాక్టర్.సి హెచ్. శేఖర్ తెలిపారు. సిపెట్ అడ్మిషన్ టెస్ట్ (సిఏటి) ను జూన్ 8.2025 ఆదివారంనాడు విజయవాడ మరియు అనంతపురములలో నిర్వహించి,ర్యాంక్ ఆధారంగా విజయవాడ కేంద్రంలో గల 150 సీట్లను భర్తీ చేస్తారని తెలిపారు.ఈ కోర్సులను పూర్తిచేసిన వారికి ప్లాస్టిక్స్ రంగంలో గల బహుళ జాతి సంస్థ(ఎంఎన్ సి) అనుబంధ సంస్థలలో జూ. ఇంజనీర్ (ప్రొడక్షన్),మౌల్డ్ డిజైనర్ మేకర్, జూ. ఇంజనీర్ (మైంటెనెన్స్), క్వాలిటీ కంట్రోల్ విభాగాలలో ఇన్స్ట్రక్టర్ వంటి ఉద్యోగ అవకాశాలు కలవని, ప్రారంభ వేతన స్థాయి నెలకు 16వేల నుంచి 20వేలు వరకూ ఉంటుందని సాధారణ విద్యార్థులు కూడా మెరుగైన విజయాన్ని సాధించవచ్చని, ఆన్లైన్ దరఖాస్తు విధానం మరియు ఇతర సహాయతకోసం ఈ 9398050255 నెంబర్లో సంప్రదించాలని శ్రీ శేఖర్ సూచించారు.

# నేటి నుండి స్పెషల్ ఆధార్ నమోదు కేంద్రాలు ప్రారంభం

## ఎంపీడీవో వీర కిషోర్

చాపాడు మేజర్ న్యూస్ : చాపాడు మండల పరిధిలోని అంగన్వాడి పాఠశాలల యందు 0నుండి 6సంవత్సరాల వయస్సు గల పిల్లలకు పెండింగ్ మరియు అప్పరిష్కృత ఆధార్ నమోదు కొరకు స్పెషల్ ఆధార్ నమోదు కేంద్రాలు ఏర్పాటు చేయడమైనది మండల అభివృద్ధి అధికారి వీర కిషోర్ తెలిపారు. నేటినుండి 8వతేది వరకు నలుగురోజుల పాటు మరియు 12వతేది నుండి15వ తేదీ వరకు 4రోజుల పాటు ఈ స్పెషల్ ఆధార్ కేంద్రాలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో తెలిపారు. కావునా ఈ ఆధార్ కేంద్రంలో డిజిటల్ అసిస్టెంట్లను అప్లికేషన్ నమోదు చేయుట కొరకు మరియు ఆయా గ్రామ సచివాలయానికి సంబంధించిన మహిళా పోలీసులను సహాయకురాలిగా నియమించామన్నారు. పంచాయతీ కార్యదర్శుల ఏరియాకు సంబంధించిన వారికి అందరికీ తెలియపరచి సచివాలయ సిబ్బందితో సమాచారం అందించి ఆధార్ నమోదు ప్రక్రియ జరుగుటకు పూర్తి బాధ్యత నిర్వహించవలసినదిగా కోరారు.

# రూ. 3.50 లక్షల అభివృద్ధి పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్

## ఫిట్ పర్సన్ శంకర్ బాలాజీని అభినందించిన ఎమ్మెల్యే పుట్టా





బ్రహ్మంగారిమఠం మేజర్ న్యూస్ ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి మఠంలో మూడు కోట్ల 50 లక్షల ఎపాయలు అభివృద్ధి పనులను మైదుకూరు శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మఠం ప్రాంగణంలో ఉన్న శ్రీవీరబ్రహ్మేంద్రస్వామి కళ్యాణ మండపాన్ని, పిఆర్ఓ కార్యాలయాన్ని, శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి మఠం ప్రహరీ నిర్మాణం, టీటీడీ ప్రాంగణంలో ఫ్లోరింగ్ పనులను, అలాగే పోలేరమ్మ గుడి ఫ్లోరింగ్ పనులకు, సంబంధించి వివిధ రకాల పనులను మూడు కోట్ల 50 లక్షలు పూర్తి చేసి పనులను ప్రారంభిం చడం జరిగిందని ఆయన అన్నారు. ఈ పనులు ఒక కోటి 25 లక్షల సిజిఎఫ్ కింద మిగిలిన డబ్బు మఠం నిధుల కింద ప్రారంభించడం జరిగింది అన్నారు. పోలేరమ్మ గుడి గతంలో ఓ చెట్టు కింద పోలే రమ్మ అమ్మవారు ఉండేవారు చుట్టూ అంత డెవలప్ లేకుండా ఉండే ది. ఇప్పుడు చూస్తే ఎంత అద్భుతంగా చేశారు చాలా ఆనందంగా ఉంది ఆయన అన్నారు. శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి మఠాన్ని ఇంత డెవలప్ చేసిన పిట్ పర్సన్ శంకర్ బాలాజీని అభినందించారు. అభి వృద్ధి పనులు చేసే అధికారికి సపోర్టు చేయాలని ఇబ్బంది పెట్టకూడదన్నారు. పిట్ పర్సన్ శంకర్ బాలాజీ చాలా అభివృద్ధి చేస్తాడని మంత్రికి కూడా నేను చెప్పానన్నారు. శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి మఠం అభివృద్ధి చేయాలనే ఆశ ఉందని చెప్పారు. మఠానికి నిధులు ఎక్కువ శాతం ఎలా తేవాలని అధికారులతో మాట్లాడగా వారు నాకు ఒక సలహా ఇచ్చారు. మీకు ఎక్కువ నిధులు కావాలంటే ఒక పథకం ఉంది సెంట్రల్ గవర్న మెంట్‌లో ప్రసాదం అనే పథకం ద్వారా నిధులు తీసుకురావచ్చు నా దృష్టికి తీసుకురావడం జరిగింది. నా కుమారుడు ఎంపీ కావడంతో ఆయన లెటర్ ద్వారా త్వరలో సెంట్రల్ గవర్నమెంట్ తో మాట్లాడి 30 కోట్లు నిధులు తీసుకొస్తాను అన్నారు. ఈ ప్రారంభోత్సవం కార్యక్రమంలో శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి ఎనిమిదో తరం మనవడు శ్రీ వెంకటాద్రి స్వామి, శ్రీ ఈశ్వరీ దేవి మఠం పీఠాధిపతి శ్రీ వీర శివ కుమార స్వామి, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు సీనియర్ నాయకులు చెన్నుపల్లి సుబ్బారెడ్డి, మండల తెలుగుదేశం నాయకులు కానాల మల్లికార్జున రెడ్డి, తెలుగు దేశం నాయకులు, మిల్లు శీను, పుట్టా ప్రభాకర్ యాదవ్, సాంబ శివరెడ్డి, పూజ శివయ్యయాదవ్, బోలా శీను, నరసింహ గౌడ్, పుట్టాల శివ పాల్గొన్నారు.




# రైతు బజార్‌లో న్యాయ విజ్ఞాన సదస్సు

కడప లీగల్ - మేజర్ న్యూస్

రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అమరావతి ఆదేశానుసారంగా, జిల్లా ప్రధాన న్యాయ మూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ గౌరవ చైర్మన్ డాక్టర్ సి.యామిని, సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ ఎస్.బాబా ఫక్రుద్దీన్ సూచనల మేరకు అసంఘటిత కార్మికులకు అవగాహన కార్యక్రమాల సందర్భంగా కడప నగరం రైతు బజార్ నందు ఆదివారం వ్యవసాయ కార్మికు లలకు, మత్స్య కార్మికులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. చట్టపరమైన సహా యం, ఆస్తి వివాదాలు, బాల కార్మి కులు, ఉద్యోగి-యజమాని సమస్యలు, ఈ-శ్రమ కార్డుల పట్ల అవగాహన పెంచుకోవా లి, ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి, అసంఘటిత కార్మికుల/వ్యవ సాయ కార్మికుల సమస్యలను గుర్తించడం వారికి తగు న్యాయ సహాయం అందించడం, ఉచిత న్యాయ సహాయము, లీగల్ సర్వీసెస్ హెల్ప్ లైన్ నెంబర్ 15100 మొదలగు అంశాలపై అవగాహన కలిగించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ లేబర్ అధికారి శ్రీనివాసులు, పారా లీగల్ వాలంటరీ ఈశ్వరయ్య, వ్యవసాయ కార్మికులు, మత్స్య కార్మికులు పాల్గొన్నారు.

# మావుళ్ళమ్మను దర్శించుకున్న ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి



చక్రాయపేట మేజర్ న్యూస్: చిలేకాంపల్లిలో వెలసిన మావుళ్ళమ్మ తల్లిని కడప పార్లమెంట్ సభ్యులు వైఎస్ అవినాష్ రెడ్డి దర్శించుకున్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ పూజారులు ఆయనకు వేద ఆశీర్వాదం అందించారు .అనంతరం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఇచ్చిన ఆత్మీయ విందులో ఆయన పాల్గొన్నారు. అనంతరం కుప్పం గ్రామా సర్పంచ్ గంగయ్య మనవడు కేశఖండన మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు .ఆయనతో పాటు వైయస్ఆర్ సీపీ మండల అధ్యక్షుడు బెల్లం ప్రవీణ్ కుమార్ రెడ్డి,జెడ్పీటీసీ శివప్రసాద్ రెడ్డి,ఎంపీపీ మాధవి బాలకృష్ణ,జిల్లా కార్యదర్శి ఈశ్వర్ రెడ్డి,శంకర్ రెడ్డి,సచివాలయల జేఏసీ కన్వీనర్ లొమడ రామాంజనేయ రెడ్డి, హరినాథ రెడ్డి, శేషా రెడ్డి,చిదంబరం రెడ్డి,పలువురు వైసిపి శ్రేణులు వెంట ఉన్నారు

# గణపతి పూజతో ప్రారంభమైన అగస్త్యేశ్వరస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు

ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: పట్టణ నడిబొడ్డున వున్న అగస్త్యేశ్వర ఆలయంలో నవాహ్నిక దీక్షతో8 అనగా తొమ్మిది రోజుల దీక్షతో జరిగే శ్రీ అగస్త్యేశ్వర స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవములు ఆదివారం అద్వితీయంగా ప్రారంభం అయ్యాయి. మొదటి రోజు కార్యక్రమాలు, పరిషద్దక్షిణ, గణపతి పూజ,పుణ్యాహవాచనం, పంచగవ్యం, త్రిశూల పూజ, అంకు రార్పణ, వాస్తుపూజ, అగ్నిముఖం, ధ్వజారోహణ, దేవాలయ బలిహరణతో ప్రారంభించారు. వందలాది మంది భక్తాదులు వచ్చి స్వామి వారిని అమ్మవారిని దర్శించి తీర్థప్రసాదాలు స్వీక రించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈ.ఓ.కే.రామచంద్రాచార్యులు, ఆలయ చైర్మన్ కొత్తమిద్దె రఘురామిరెడ్డి, పాలక మండలి ఆధ్వర్యంలో అర్చక స్వాములచే నిర్వహించారు.



# సీతారాముల విగ్రహా ప్రతిష్ట మహోత్సవం




వేంపల్లె, మేజర్ న్యూస్: ఈనెల 6 నుంచి 8వ తేది వరకు సీతారాముల విగ్రహా ప్రతిష్ట మహోత్సవం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. వేంపల్లెలోని బోడ్డు రాచన్న వీధిలో నూతనంగా నిర్మించిన శ్రీ హనుమంత్ సమేత సీతారామ లక్ష్మణా ఆలయాన్ని నిర్మించారు. 6వ తేది ఉదయం యాగశాల ప్రవేశం, కలశ స్థాపన, పుణ్యహవాచనం, 7వ తేదీన గణపతి పూజా, వేదాపారాయణం, హెూమాలు, అభిషేకాలు 8న పాతాకల పూజా, విగ్రహ ప్రాణ ప్రతిష్ట, గోదర్శనం, పూర్ణా హెూతి, తీర్థ ప్రసాదాలు అంద జేయడం జరుగుతుందని చెప్పారు. సర్పంచ్ రాచినేని శ్రీనివాసులు, రాచినేని వేణు ఆధ్వర్యంలో భక్తులకు మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కావు భక్తులు అందరూ కార్యక్రమంలో పాల్గొన్ని విజయవంతం చేయాలని కోరారు.

# 12వ పిఆర్సి కమిటీ నియమించి ఐఆర్ వెంటనే ప్రకటించాలి



కడప ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ ఉద్యోగ ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన ఆర్థిక బకాయిలు వెంటనే చెల్లించే విధంగా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని ఎమ్మెల్సీ రామగోపాల్ రెడ్డిని యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మి రాజా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలెం మహేష్ బాబు కోరారు. ఆదివారం ఉదయం ఎమ్మెల్సీ రామగోపాల్ రెడ్డి ని పులివెందులలోని ఆయన స్వగృహం నందు కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2023 నాటికి పిఆర్సి గడువు ముగిసిందని,గత ప్రభుత్వం పిఆర్సి కమిటీ నియామకం చేపట్టి ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం వల్ల 12వ పి.ఆర్.సి కమిటీ పని ప్రారంభం కాలేదని తెలిపారు.కొత్తగా ఏర్పడిన ప్రభుత్వమైనా 12వ పి ఆర్ సి కమిటీ ఇప్పటివరకు నియామకం చేయకపోవడం తగదన్నారు. గత ప్రభుత్వం నియామక చేపట్టిన చైర్మన్ తన పదవికి రాజీనామా చేశారని, ప్రస్తుత ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 9 నెలలు కావస్తున్న పిఆర్సి కమిటీ నియమించక పోవడం శోచనీయమన్నారు. కావున వెంటనే 12 పిఆర్సి కమిటీని వెంటనే నియమించాలని కోరారు. గత ప్రభుత్వం చెల్లించాల్సిన 11వ పిఆర్సి అరియర్స్ డిఏ అరియర్స్ 2022 నుంచి ఇప్పటివరకు ఎల్ ఎన్కాష్మెంట్ చెల్లించలేదన్నారు. సిపిఎస్ ఉద్యోగులకు డిఏ అరియర్స్ చెల్లించలేదని వాటిని వెంటనే చెల్లించేందుకు ప్రభుత్వ పరంగా కృషి చేయాలన్నారు. అలాగే 2003 డీఎస్సీ లో నియామకమైన ఉపాధ్యాయులకు సిపిఎస్ విధానం రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని వెంటనే అమలు చేయాలని తెలిపారు ఎం టి ఎస్ ఉపాధ్యాయులను రెగ్యులర్ చేయాలని, వారి పదవీ విరమణ వయసు 62 సంవత్సరాల పెంపుదలకు కృషి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిలర్ డి కృష్ణారెడ్డి నాయకులు జి వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.